ANDHRA BHOOMI

SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74003
Office — 72244

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

ఉదయం ★ ★

Regd A-309

ఆంధ్రభూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28–00	రు. 23–00
అర్ధ సంవత్సరానికి	రు. 15–00	రు. 12–00
మూడు నెలలకు	రు. 8–00	రు. 6–25

తరతరాలుగా కోరునది ...
గవర్నర్ బీడీ బీడీలు
ముఖ్యమైన రైల్వే స్టేషన్ కొట్లలోను దొరుకును
GOVERNOR BEEDI FACTORY, MADRAS-12
Distributors S. K పాషా
1854 సుభాష్‌రోడ్ సికిందరాబాద్ AP

110553

సంపుటి: 3 సంచిక 147 * సికిందరాబాద్ 1-3-1963 శుక్రవారం * 6 పేజీలు 7 నయాపైసలు

డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ అస్తమయం

స్వాతంత్ర్య సమరయోధాగ్రేసరుడు, భారత రిపబ్లిక్ తొలిరాష్ట్రపతి హఠాత్తుగా కనుమూత

గాంధీజీ కోవకు చెందిన నాయకులలో అగ్రగణ్యుడు, పురుషోత్తముడు, రాజర్షి

మృతికి రాష్ట్రపతి ప్రధాని ప్రభృతుల సంతాపం

దేశవ్యాప్తంగా నేడు ప్రభుత్వ కార్యాలయాల మూసివేత:

వారంరోజుల సంతాప సమయం ప్రకటన

పాట్నా, ఫిబ్రవరి 28 (పి. టి ఐ.)

మాజీ రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ నేటి రాత్రి ఇక్కడ సదాకత్ ఆశ్రమంలో కాలధర్మం చెందారు.

డాక్టర్ ప్రసాద్‌కు హఠాత్తుగా ఫ్లూరోనిమోనియా వచ్చినది రాత్రి 10 గంటల 15 నిమిషాలకు ఆయన శాశ్వతంగా కన్నుమూశారు.

దేశవ్యాప్తంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలన్నిటినీ రేపు మూసివేస్తారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ భవనాలన్నిటిపైన జాతీయ పతాకాలను సగం వరకూ దించుతారు.

డాక్టర్ ప్రసాద్ ఈరోజు సాయంకాలం పాట్నా యూనివర్సిటీ బార్షిక పట్టభద్రోత్సవంలో పాల్గొనవలసినవారు కాని, హఠాత్తుగా ఆయన అస్వస్థులు కావడంమూలాన ఆ సమావేశానికి హాజరు కాలేకపోయారు ఆయన గైర్ హాజరీ లో ఆయన ప్రసంగాన్ని బిహార్ అసెంబ్లీస్పీకర్ శ్రీ ఎల్ ఎన్. సుధాంశు చదివి వినిపించారు.

డాక్టర్ ప్రసాద్ ఈరోజు ఉదయం హఠాత్తుగా ఫ్లూరోనిమోనియాకు గురి అయినారు

అతర్వాత తీవ్రంగా జ్వరంవచ్చినది లోత్రి సుమారు 7.30 కు ఆయనకు శ్వాసతీసుకొనడం కష్టంగా తయారైనది కుడిరొమ్ములో హొప్పికూడా వస్తున్నట్టు తేల్చారు. కాగా తెమటలుపోయడం కూడా ప్రారంభమైనది రెండు గంటల తర్వాత మృత్యువు సంభవించినది

అంతిమ ఘడియలు

డాక్టరు ప్రసాద్ అవసాన దశలో ఆయన రెండవ కుమారుడు శ్రీ ధనంజయ ప్రసాద్ తో పాటు కుటుంబ సభ్యులు యనస్మారి ఆయన వద్దనే ఉన్నారు. ఆయన వైద్యులు డాక్టరు టి ఎన్ బెనర్జి డాక్టరు రఘునాథ్ శరణ్ డాక్టరు ఎన్ ఎన్. శ్రీవాస్తవ, అంతరంగిక కార్యదర్శి శ్రీ భాటియా కూడా ఆయన వద్దనే ఉన్నారు

గత సాయంకాలం వరకూ మృత్యువు మీపంలో ఉన్న సూచనలే లేవు అని డాక్టరు టి ఎన్ బెనర్జీ అన్నారు.

రాష్ట్రపతి సంతాపం

రాజేంద్రప్రసాద్ కుమారుడు శ్రీ మృత్యుంజయ ప్రసాద్‌కు పంపిన సందేశంలో రాష్ట్రపతి డాక్టరు రాధాకృష్ణన్ ఇలా పేర్కొన్నారు:

"డాక్టరు రాజేంద్రప్రసాద్ ఆకస్మిక మృతి తీవ్రాఘాతం ఇటీవలే న్యూఢిల్లీ పౌరులు అత్యంత ఆదరణతో ఆయనకు వీడ్కోలు ఇచ్చారు స్వాతంత్ర్యోద్యమంలోని స్వార్థం పోరాడిన మహనీయులు దేశభక్తి పరిపూరితులు. పుణ్యమూర్తి నా వ్యక్తిగత మిత్రులు. ఆయన అస్తమయానికి యావద్భారత దేశం ఎంతో వగపడుతుంది. ఆయన నిస్వార్థ సేవ చిరస్మరణీయం ఆయన మహాదాత్త జీవితం భవిష్యత్తులో మనకు మార్గదర్శక మవుతుంది

ప్రధాని శ్రద్ధాంజలి

"డాక్టరు రాజేంద్రప్రసాద్ కాల ధర్మం చెందారనే విచారకర వార్త ఇప్పుడే విన్నాను ఈ వార్త ఒక తీవ్రాఘాతం అని ప్రధాని నెహ్రూ తమ సంతాప సందేశంలో పేర్కొన్నారు. ఆయన ఇంకా ఇలా అన్నారు

"ఆయన పట్ల కూడుగల శ్రద్ధా భక్తులు చూపడానికి ఒకసారి ఆయన వద్దకు వెళ్ళి వద్దామనుకొన్నాను రాజేంద్రబాబు కన్ను మూయడంతో గాంధిజీ పన్నిన హితులైన మహానాయకులలో మరొకరు మనలను వీడిపోయారు. స్వాతంత్ర్య పోరాటంలో ఆయన నిర్వహించిన పాత్ర చరిత్రలోనే ప్రధాన అధ్యాయంగా వెలుగొందుతుంది. స్వాతంత్ర్య సముపార్జన తానంతరం రాష్ట్రపతి పదవిని అలంకరించారు. అత్యాన్నతమైన రాష్ట్రపతి పదవీనిర్వహణలో ఆయనప్రముఖపాత్ర నిర్వహించారు గత స్మృతులు క్రమక్రమంగా అదృశ్యమవుతాయి మిగిలి ఉన్న మనమే ఈ భారాన్ని మోయాలి

"గత కొన్నేళ్ళుగా ఆయన మనకు అంగదెసిన సాహసోపేతమైన నాయకత్వం, ఆయన మృదు స్వభావం, పరిణత చెందిన విజ్ఞానం మనకు చిరస్మరణీయం అయనకు ఇవేమన నివాళులు"

విజయలక్ష్మి పండిత్ సంతాపం

"రాజేంద్రబాబు ఆకస్మికంగా అస్తమించారనే విషాదవార్త దిగ్భ్రమ కలగించింది. ఆ సమయంలో నాహృదయం ఎంత వేదనకు గురయిందో చెప్పలేను" అని మహారాష్ట్ర గవర్నర్ శ్రీమతి విజయలక్ష్మి పండిత్ అన్నారు

ఆమె ఇంకా ఇలా అన్నారు"

చరిత్రను నిర్మించిన భరతమాత పుత్రులలో ఆయన ఒకరు. స్వాతంత్ర్య ఉద్యమాన్ని రూపొందించడానికి

(మిగతా 5వ పేజీలో)

పెకింగ్ కుమైత్రీయాత్ర నేడే ప్రారంభం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 28

రేపు సాయంత్రం [మార్చి 1] రాజ్‌ఘాట్ వద్ద నుండి పెకింగ్‌కు బయలుదేరనున్న స్నేహయాత్ర, చైనా. భారత దేశాల ప్రజల మధ్య పరస్పరావగాహనను పెంపొందించడానికి జరిగే కృషిలో ఉడతాభక్తిగా చేస్తున్న చిన్న ప్రయత్నంగా సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ వర్ణించారు

ఉభయ దేశాలమధ్యఉన్న వివాదాన్ని పరిష్కారం చేసే ఉద్దేశ్యంతో ప్రపంచ శాంతి దళం శాంతి సేవా మండల్ లు ఈ స్నేహ యాత్రను నడపాలని ఉద్దేశించ లేదని చైనాభారత సరిహద్దువివాదం పరిష్కారం అయినా లేక ఈ లోగా పోరాటం ప్రజ్వరిల్లినా, ఈ "యాత్ర" ఆగబోదని ఆయన అన్నారు

ప్రపంచ వ్యవహారాల ఇండియన్ కౌన్సిల్ ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో నిన్న ఆయన ప్రసంగించారు రివరెండ్ మైకేల్ స్కాట్ శ్రీ శంకర్ రావ్ దేవ్ కూడా ఈసమావేశంలో మాట్లాడారు.

స్నేహయాత్ర బృందం చైనాలో ప్రవేశించడానికి అనుమతి కోరుతూ వ్రాసిన లేఖకు చైనా శాంతి సంఘం వద్ద నుండి గాని చైనా ప్రభుత్వం వద్ద నుండి గాని ఇంత వరకూ ఎట్టి సమాధానం రాలేదని శ్రీ జయప్రకాశ్ అన్నారు

ఒకవేళ అనుమతి లభించకపోయిన పక్షంలో ఏమి చేయాలో ఈ దళంలో నిర్ణయించడం సాధ్యం కాదని ఆయన అన్నారు.

ఈ అణుయుగంలో రాజ్యాల మధ్య యుద్ధం వస్తే మానవజాతికి సంభవించగల విధ్వంసాన్ని గురించి ఆయన వివరించారు

సంభాషణల ద్వారా వివాద పరిష్కారం కుదరకపోతే అమెరికా ప్రపంచంలోని శాంతి కాముకులు ఒక యంత్రాంగాన్ని రూపొందించి పరిష్కార మార్గాన్ని అన్వేషించాలని అన్నారు.

అనంతరం శ్రీ శంకర్ రావ్ దేవ్ మాట్లాడుతూ, సత్యం, అహింసలు భారతీయ సంస్కృతిలో ఒక భాగమని అన్నారు

చైనా భారతదేశాలు తమ వివాదాన్ని ప్రయోజనకరంగా పరిష్కరించుకోగలవని ఆశిస్తున్నామని అవాదిగా మిత్రులుగాఉన్న ఈ ఉభయ రాజ్యాల మధ్య ఈవిధంగా సంఘర్షణలు రేగడం చాలా విచారకరమైన సంఘటన అని అన్నారు

సాంకేతికాభివృద్ధివల్ల ప్రపంచరాజ్యాల మధ్య ఉన్న దూరం తగ్గిపోయిందని, రివరెండ్ స్కాట్ అన్నారు.

జాతీ సార్వభౌమత్వాన్ని గురించి ఉన్న పాత విభావాలను విడవాల్సిన సమయం ఆసన్నమ యిందని, ప్రస్తుత ప్రపంచ పరిస్థితులకు తగినట్లుగా మానవ విభావాలను రూపొందించాలని అన్నారు.

275 కోట్ల మేరకు కొత్తపన్నులు ప్రతిపాదన

బడ్జెటు సంగ్రహ స్వరూపం

(లక్షల రూపాయలలో)

	బడ్జెటు 1962-63	సవరించిన అంచనా 1962-63	బడ్జెటు 1963-64
ఆదాయం.	13,80 01	16 00,26	15,85 78
			+2,15 00
ఖర్చు	13,81,35	15,62 81	18 52 40
మిగులు +	-72	-22,01	-2 61, 67
లోటు (—)			+ 65,00

కొత్త పన్నులు నేటి నుండే అమలు

ధరలు విపరీతంగా పెరగకుండా అరికట్టడానికి చర్యలు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 28 (పి టి ఐ)

పన్నుల ప్రతిపాదనలను అమలు పరచేందుకై ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ బిల్లును నేడు ప్రతిపాదించారు.

ఆదాయం పన్ను సూపర్ టాక్సు ప్రస్తుత రేట్లలో మార్పులు ఉండవని ఈ బిల్లు అంశాలకు సంబంధించి వివరణలు మెమోరాండంలో పేర్కొన్నారు

ఆర్థిక శాఖ పత్రికా ప్రకటన

కేంద్ర ఈ మంత్రిత్వశాఖక ప్రతికా ప్రకటనలో విధంగా తెల్పినది.

ఆర్థిక మంత్రి నేడు లోకసభలో ప్రతిపాదించిన ఆర్థిక బిల్లు ప్రకారం కొన్ని వస్తువులపై ఎక్సైజ్ సుంకం రేటు హెచ్చించ బడబడమన్నవి కొన్ని ఇతర వస్తువులపై ప్రత్యేక ఎక్సైజ్ సుంకం విధించడానికి కూడా తలపెట్ట బడింది

ఈ మార్పులతో పాటు అత్యవసరం కాని అన్ని వస్తువుల దిగుమతి సుంకాలు పెంచివేయని సూచనలపై ఎక్సైజ్ సుంకం రద్దుచేయబడు తున్నది ఈ మార్పులన్ని 1963మార్చి ఒకవ తేదీ నుండే అమలోకి వస్తాయి

సుంకంలో ఈ మార్పు ఫలితంగా కిరోసిన్ ఈ వస్తువుల అమ్మకం ధరలో స్వల్ప మార్పులు చేయడం అవసరం కావచ్చు ఈ విధంగా చేయదలచిన మార్పుల ప్రభావాన్ని పరిశీలించిన పిమ్మట భారతప్రభుత్వం 1962 రక్షణ నిబంధనలకింద జారీచేసిన 1963 వంవత్సరపు అత్యవసర నరుకుల ధరల (కంట్రోల్) ఉత్తర్వు అనేప్రత్యేక ఉత్తర్వు ననుసరించి కొన్ని వినియోగ వస్తువులు అంటే ఉదాహరణగా కిరసనాయిలు వనస్పతి, బట్టల సబ్బులు ముద్రణా వ్రాతకాగితాలధరలలో హెచ్చింపునకు గరిష్ఠ పరిమితిని నిర్ణయించినది,

ఈఉత్తర్వు ప్రకారం ఈ వరకులను అమ్మేవర్తకులందరూ వాటిని నిజంగా హెచ్చించిన రేట్లకు కొన్నట్లయితే 1963 ఫిబ్రవరి 1వ తేదీనాడు బజారులో అనరుకుల ధరలను తాము ఇప్పుడు వాటిని అమ్మదలచిన ధరను దుకాణంలో ప్రముఖంగా ప్రకటించవలసి ఉంటుంది.

ఏ సందర్భంలోకూడా మేలిరకం కిరసనాయిలు ధర 18.5 లిటర్లుకల డబ్బా ఒక్కటికి 2 రూపాయల 40 నయాపైసలను, ముప్పావు లిటర్ పట్టే సీసా ఒకంటికి 10 నయాపైసలను మించరాదు అలాగే వానిరకం కిరసనాయిలు విషయంలో డబ్బాకు రు.1,70 సీసాకు 7 నయాపైసలకన్న ధర హెచ్చించరాదు

వనస్పతి కిలోగ్రాము డబ్బా ధర ఏడు నయాపైసల కంటెనూ రెండు కిలోగ్రాముల డబ్బాఖరీదు 13నయాపైసల కంటెను నాలుగు కిలోగ్రాముల డబ్బా ధర 26 నయాపైసల కంటెనూ, పదహారున్నర కిలోగ్రాముల డబ్బాఖరీదు

(మిగతా 5వ పేజీలో)

బడ్జెట్ విశేషాలు

దేశరక్షణకు ప్రాముఖ్యమిచ్చి 1963-64వ సంవత్సరపు బడ్జెటు రెవిన్యూ అంచనాలు రూ 1585 73 కోట్లు.

ఖర్చు అంచనాలు రూ, 1352.40 కోట్లు

రెవిన్యూ శాఖాశ్రింద లోటు రూ. 261 67 కోట్లు.

రక్షణకు కేటాయింపు రూ. 667 కోట్లు

ప్రణాళికా వ్యయం రూ. 1323 కోట్లు.

పెట్టుబడి వ్యయం రూ. 827 కోట్లు.

మార్కెట్ ఋణాలు రూ 400 కోట్లు

కొత్తవిదేశీ ఋణాలు రూ. 462 కోట్లు.

మొత్తంమీద లోటు రూ. 454 కోట్లు.

1962-63 లో సవరించిన రెవిన్యూ అంచనాలు సుమారు రూ. 1500 కోట్లు

సవరించిన ఖర్చు అంచనాలు రూ. 1522 31 కోట్లు

సవరించిన రెవిన్యూశాఖాలోటు రూ. 22.06 కోట్లు.

రెవెన్యూలో సగానికి పైగా రక్షణ శాఖ వ్యయానికి కేటాయింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28 [పి టి ఐ.]

కేంద్రప్రభుత్వ చరిత్రలో ఇదివరకు ఏ ఆర్థిక మంత్రీ విధించనంత భారీయెత్తున అంటే సుమారు 275.5 కోట్ల మేరకు అదనపు ఆదాయాన్ని రాబట్టడానికి లోకసభలో ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు కొత్త పన్నుల ప్రతిపాదనలు ప్రకటించారు.

1963–64 సంవత్సరపు బడ్జెట్ అంచనాలను సభలో ప్రతిపాదించిన శ్రీ మొరార్జీదేశాయ్ పన్నులు ప్రస్తుత స్థాయిలో ఉన్నట్టయితే వచ్చే సంవత్సరం కేంద్ర రెవెన్యూ రు. 1,585–78 కోట్లు, వ్యయం రు 1 852–40 కోట్లు ఉండగలదని అంచనా వేశారు.

చైనా దురాక్రమణ ఫలితంగా వచ్చే సంవత్సరం రక్షణవ్యయం గణనీయంగా అంటే 867 కోట్ల రూపాయలకు పెరిగినది. ఇది కేంద్ర బడ్జెట్‌లో సగానికన్న ఎక్కువ. గత సంవత్సరపు బడ్జెట్ అంచనాలలో రక్షణ శాఖకు కేటయించిన మొత్తంకన్న 861 కోట్ల రూపాయలు అధికం.

అదనపు ఆదాయాన్ని రాబట్టడానికి ఆర్థికమంత్రి వివిధ పన్నుల ద్వారా ప్రజలపై వేయబోతున్న విస్తృత పరిధి కలిగిన పన్నుల భారం ఈ అదనపుభారం కలిగిన ఎరుగనంతగా ఉన్నదని అంగీకరిస్తూనే ఆయన వివిధ వర్గాలపైన న్యాయమైన పద్ధతిలో పన్నుపెట్టు పంచడానికి యత్నించామని పేర్కొన్నారు. అదనపుపన్నులు ఎంత అధికంగా ఉన్నాయంటే వీరి ప్రజానీకం కూడా ఎంతో కొంతభాగం పంచుకోనిదే అని తీరడం సాధ్యంకాదు. ఈ పాడు మనం ఎదుర్కొంటున్న సవాలు ఎంత మహత్తరమైనదంటే ప్రతిపౌరుడు త్యాగం చేయక తప్పదు అందువల్ల మన జీవన విధానంలో అంతర్భాగంగా మనం అంగీకరించిన ధర్మ సాంఘిక న్యాయ విషయాల పట్ల మనం ఇదివరకటి కన్న ఇప్పుడు అధిక శ్రద్ధ వహించడం అత్యవసర మవుతుంది అని శ్రీ మొరార్జీ అన్నారు.

ప్రణాళికా పెట్టుబడి

వచ్చే సంవత్సరం ప్రణాళికాపెట్టుబడి 1651 కోట రూపాయల మేరకు ఉంటుంది ఇందులో కేంద్రప్రణాళికకు 901 కోట రూపాయలు రాష్ట్రాల ప్రణాళికలకు 750 కోట రూపాయలు ప్రత్యేకించారు. ఇది మొత్తం ప్రణాళిక పెట్టుబడి రు 7.500 కోట్లలో 22శాతం వరకు ఉంటుంది,

విదేశ సహాయం 462 కోట్లు

వచ్చే సంవత్సరం విదేశ సహాయం రు 462 కోట మేరకు ఉంటుంది ప్రజల నుండి రు 4.0 కోట్లరూపాయలు రుణంగా వేకరిస్తారు. ఈ 400 కోట్ల రూపాయలలో 100 కోట్లు రాష్ట్రాలకు ఇస్తారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి రుణాలు సేకరించాలన్న జాతీయాభివృద్ధి మండలి నిర్ణయాన్నమన్నరించి ఈ కేటాయింపు జరిగినది

నిర్బంధ పొదుపు పథకం

శ్రీ మొరార్జీ అన్ని తరగతుల ప్రజలకు వర్తించే నిర్బంధ పొదుపు పథకాన్ని కూడా ప్రకటించారు ఈ పథకం ద్వారా రు 65 కోట్లనుండి రు 70 కోట్ల వరకు ఆదాయం వస్తుంది. దీనిని కేంద్ర శాసనశాఖ రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ పంచుకొంటాయి కేంద్రానికి 40 కోట్ల రూపాయల మేరకు ఉంటుంది

151 కోట్లమేరకు లోటు దారీ ద్రవ్య విధానం

ఈ విధంగా అన్ని మార్గాల ద్వారా వచ్చే అదనపు ఆదాయం పోగా ఇంకా 161 కోట్ల రూపాయల తరుగు ఉంటుంది దీనిని పూడ్చడానికి లోటు దారీద్రవ్య విధానాన్ని అవలంబిస్తారు. ఈ మేరకు లోటుదారి ద్రవ్య విధానం అవలంబించడం దుష్పరిణామాలకు దారి

(మిగతా 5వ పేజీలో)

మొరార్జీ ప్రసంగం 3వ పేజీలో

"సోషలిస్టు లక్ష్యానికే విరుద్ధం

పార్లమెంటులో వివిధ పక్షాల సభ్యుల వ్యాఖ్య

న్యూఢిల్లీ. ఫిబ్రవరి 28 (పి. టి. ఐ)

శ్రీ మొరార్జీదేశాయ్ నేడు ప్రతిపాదించిన కొత్త పన్నులు వివిధ వర్గాలపై మరింత న్యాయంగా పడేటట్టు రూపొందించి ఉండవలసినదని లాభపడిన వర్గాలు అభిప్రాయపడ్డారు

భారత సార్వభౌమాధికారాలకు చైనా తెచ్చిన ముప్పుదృష్ట్యా రక్షణకు అదనపు మొత్తాలు కేటాయించినందుకు అన్ని పక్షాల సభ్యులు సంతృప్తిని వ్యక్తపరిచారు అయితే పౌర వ్యయాన్ని

(మిగతా 3వ పేజీలో)

పొగత్రాగేవారి సందేహము!

అన్ని సమయాలందుమా మీరు విరామంగా ధూమపానం చేయుటకు వీలుండదు. ఉదాహరణకు, రోగి గదిలో దోగనిమక్తుడై కోలుకుంటున్న రోగి ధూమపానం చేయుమంటేనే మీరు విరామంగా ధూమపానం చేయవచ్చును, ఆధ్యాత్మికమైనవి, కర్మక్రియాది యదా విధిగా జరిపేసమయాలందు ధూమపాన విషేధం అత్యుత్తమం.

ధూమపానమునకు, అహారగ్రహణమునకు మంచి ఆహ్లాదకరమైనవి

పనామా



ఇవి చివరి దమ్ము వరకూ మంచివి

ప్రత్యేక సంప్రదాయ కర్తలు:
గోల్డన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
బొంబాయి-56.

భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ

Greens' Advtg.

పంచాంగం

శుక్రవారం
1.3.1963

శ్రీ శుభకృత్తు సంవత్సరం ఫాల్గుణ శుద్ధ పంచమి ఉదయం 8-18వరకు తరువాత ఉదయం 10-14 వరకు వర్జ్యం రాత్రి 9-8 మొదలు 11-8 వరకు తిథి ద్వయం పంచమి సప్తమి

వ్యాపారములకు:- వెండి బంగారాలు నిలకడ, స్థిర మూలధనం మూలధనం మంచి సమయం తేజి తెలుపు వస్త్రములు తగ్గుదల

రైతులకు:- మధ్యాహ్నం వేళ పువ్వులు సేకరించుటకు భూములు దున్నుటకు మంచిది

మంచిపిల్లలు:- బాకీలు రాబట్టుకొనుటకు రాజీపరిష్కారాలకు పరుగులుతీయుటకు జీవ ధర్మాలకు, దేవతా కార్యాలకు అనుకూలము ప్రయాణాలకు స్థిరాస్తి అభివృద్ధి పనులకు కోర్టు వ్యవహారాలకు, మాతన వ్యక్తులతో వ్యవహరించుటకు ప్రతికూలము

అదృష్ట సంఖ్యలు:- 6-1-8

ఆంధ్రభూమి

శుక్రవారం, మార్చి 1,63

అనుభవజ్ఞుని హితోపదేశం

బడ్జెటు చర్చలో పాల్గొంటూ శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు చేసిన ప్రసంగాన్ని విమర్శించిన అంశాలలో కేవలం ఒక్క ప్రతిపక్షనాయకుడు చేసిన విమర్శగానే పాలకవర్గం తీసుకుని ఉపేక్షిస్తే పద్విమర్శను కూడా పాలకవర్గం లెక్కచేయదని అనుకోవలసి వస్తుంది. శ్రీ విశ్వనాథంగారి ప్రసంగం మామూలు పద్ధతిలో జరగలేదు. కేవలం ప్రతిపక్ష నాయకుని వలెకాక అనుభవశాలియైన అగ్రశ్రేణి ప్రజానాయకునివలె మాటాడారాయన. ప్రసంగంలో ఆవేదన ఉంది; పరిస్థితులు తప్పుదారి పడుతున్నాయే అనే బాధ ఉంది. అందుకే నిండుతనంతో, అధికారంతో లోపాలను చూపిస్తూ వాటి నెలవారు పద్ధతులో బాగా లోపాలు రాష్ట్ర శ్రేయస్సు ఎలా సాధించాలో నిర్మాణాత్మకంగా వివరించారు. శాస్త్రనిదానించి ఆత్మపరీక్ష చేసుకోవడం పాలకవర్గానికి శ్రేయస్కరం.

ప్రసంగ మధ్యంలో శ్రీ తెన్నేటి "సామాన్యుడు నిరంతరం హింసింపబడుతూంటే ప్రభుత్వం అవేది ఎవరి మేలు కోసం ఉన్నట్లు?" అ సూటిగా ప్రశ్నించారు. కోట్లాది సామాన్య ప్రజల హృదయాలనుండి అదే కేక వినబడుతున్నది. ప్రజల వాణిని విశ్వనాథంగారు అసెంబ్లీలో వినిపించారు సుమారు పెయ్యి సంవత్సరాల క్రితం ఢిల్లీ రాజధానిగా ఒక సామ్రాజ్యం పరిపాలించిన షర్షా అనే సుల్తాను తనను తాను అదే ప్రశ్న వేసుకున్నాడు: "రైతులు సంతృప్తిగా జీవించలేకపోతే ఇక వారాజరికం దేనికి?" అన్నాడు. తాను నమ్మినది ఆచరించడానికి ప్రయత్నించాడు

నేడు విశ్వనాథంగారు ప్రజల తరపున అదే ప్రశ్న అధికారవర్గాన్ని వేస్తున్నారు ప్రతిపక్షనాయకులూ అలాగే మాటాడుతారు అది కొట్టిపారేస్తే ప్రజాస్వామ్యం అనే మాటకే అర్థం లేదు. ప్రతిపక్షాలు ఏమిచెప్పినా వినకూడదనుకుంటే వాటి మనుగడ అనవసరం ఇంతకూ శ్రీ తెన్నేటి వారు తీవ్రవాదపక్షవాది కాదు విప్లవాత్మక సిద్ధాంతాలవీ ఆయన ప్రబోధించడం లేదు. కొన్ని నిర్దిష్టమైన సూత్రాలపై ప్రభుత్వాన్ని నడిపించాలని అంటున్నారు పన్నులు వేయడంలో ఒక పద్ధతి దూరదృష్టి ఉండాలనీ పారిశ్రామిక సూత్రాలను కాక అనుభవాన్ని ఆధారం చేసుకోవాలనీ అంటున్నారు. ప్రజల పన్నులు తెల్పించే శక్తికి ఒక పరిమితి ఉంటుంది అది దాటితే పామాన్యుడు కుంగిపోవడమే జరుగుతుంది గాని ప్రభుత్వానికి అధిక ఆదాయం రాదు అంతేకాక ఎడాపెడా పన్నులభారం ఎక్కువ చేస్తే సాంఘిక విలువలు తారుమారై విపరీతి దారితీస్తాయి. —అని తెన్నేటివారి వాదన. అది నూటికి నూరుపాళ్ళు సత్యం పన్నుల విధానానికి "మితం" అనేది అతిముఖ్యం

అదనపు భూమిశిస్తుగురించీ సేల్సుటాక్సు పెంపుదలగురించీ తెన్నేటి వారు చేసిన హెచ్చరికలు నిదానంగా ఆలోచించదగినవి అలాగే ప్రభుత్వం చేస్తున్న దుబారా ఖర్చులు. ప్రతి సంవత్సరం అంచనాల కమిటీ వారూ. సిబిక్ ఎకౌంట్స్ కమిటీవారూ సమర్పించే రిపోర్టులలో. ప్రభుత్వశాఖలు చేసిన దుబారా ఖర్చులూ వృధాఖర్చులూ; ఎన్నో పేర్కొనబడుతున్నాయి. అవి ఏటేటా పరిపాటి అవడంవల్ల కాబోలు అలవాటుగా పరిణమించి వివారణకు గట్టి చర్యలు తీసుకునే ఏర్పాట్లు జరగడంలేదు. వాటిగురించి ప్రతిపక్షాలు ఎంతగా ఘోషించినా నిష్ఫలమవుతున్నాది.

ప్రభుత్వం ప్రాజెక్టులను వంతెనలను భవనాలను నిర్మిస్తున్నది. కాని నిర్మాణంలో పరిపూర్ణమైన పర్యవేక్షణ జరుగుతున్నదా? నిర్దేశించిన ప్రమాణాల ననుసరించి కట్టడాలు పోగుతున్నవా? లేదనే అందరికీ తెలిసిన బహిరంగ సత్యం. ఉన్నత ప్రమాణాలకు నిలబడని రెండవరకం సామగ్రి నిర్మాణంలో వినియోగించబడుతుంది. అందుకే వంతెనలు బీటలువారుతాయి; భవనాలు నిరంతరం మరమ్మతులను కోరతాయి. సరియైన పర్యవేక్షణ ఉండదు. రూపాయి పరిపోయేచోట రెండు రూపాయలు ఖర్చయినా, అర్థరూపాయి పని మాత్రమే జరుగుతుంది. నైతిక ప్రమాణాలు చెదిరిపోయాయి ప్రభుత్వ వ్యయం అనేవరికి అందరికీ అలసత్వం బాధ్యతారాహిత్యం ఎక్కువై పొదుపరితనం అనేది మృగ్యమవుతుంది ఈ దిగజారుడును అరికట్టి ప్రమాణాలను నెలకొల్పడం పాలకవర్గ బాధ్యతకాదా?

వ్యవసాయరంగంలో ఉత్పత్తి, పరిశ్రమల అభివృద్ధి ప్రాజెక్టుల భవితవ్యం-అన్నీ నిరాశాజనకంగానే ఉన్నాయి. కాంగ్రెస్. సభ్యులు కూడా అసంతృప్తి వెల్లడించారు నాలుగు లక్షల యకరాలు అదనంగా సాగులోకి వచ్చినా ఆ నిష్పత్తిలో ఆహారోత్పత్తి పెరగలేదు పైగా యీ ఏడు పంటలు రాలుబడి తక్కువైందని రైతులంటున్నారు. పరిశ్రమలను చూడబోతే విద్యుచ్ఛక్తికరువు ఎదురైంది ఒకవంక విద్యుచ్ఛక్తిని పొదుపుచేస్తూ, పీఢీదీపాలను సైతం తగ్గిస్తూ మరొకవంక ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారు కొత్త పరిశ్రమలు స్థాపించబోయే వారికి అవసరమైన విద్యుచ్ఛక్తి పరఫరా చేస్తామని హామీ నిస్తున్నారు వినడానికి మధురంగానే ఉందిగాని అది ఎలా సాధ్యం? ఉన్న కొద్దిపాటి పరిశ్రమల అవసరాలనే తీర్చలేక పోతూంటే కొత్తవాటికి విద్యుచ్ఛక్తి ఎక్కడనుండి వస్తుంది?

ప్రాజెక్టుల వంగతి చూద్దామంటే అలజడి చేసి చేసి అందరికీ విసుగెత్తిపోయింది కేంద్రం కదలదు కదిలించే శక్తి మనకు లేదు 1951 నదీజలాల ఒడంబడిక అగ్రాయిదాలతో నిమిత్తం కండానే శ్రీశైలం ప్రాజెక్టును కేంద్రం మంజూరు చేయవచ్చునని ముఖ్యమంత్రిగారే అంగీకరిస్తున్నారు ఐనా కేంద్రం మంజూరు చెయ్యదు!

ఎటు చూసినా పరిస్థితులు సంతృప్తికరంగా లేవు ఆ విషయం ప్రభుత్వానికి "మితం" అనేది అతిముఖ్యం

విమర్శ

"ఆడవాళ్ళకి తగవాడుక్కులిచ్చి పాడేస్తున్నాం మేం" అంటూ పాడారిగా వచ్చాడు సుందరం

"వెనుకటి కథ మోస్తరుగా ఉంది మీరు వాక్కుల్ని దానంచేయడం చూస్తే ఒక రాజన శవు వ్యక్తి కొన్నికోట్ల విండా ధాన్యము స్థింపించి దానంచేయ దానికి కూర్చున్నాడట. వచ్చిన ప్రతి యాచకునికీ చేటలతో కొలిచిఇవ్వడం మొదలుపెట్టాడట ఎంత పేపు ఎన్ని చేటలిచ్చినా అక్కడ ధాన్యంలో పదోవంతయినా ఖాళీకాలేదట వినుగొచ్చి అలసిపోయి ఇక ఈదానం వావల్ల కాదన్నాడట అలాగా మీరు అప్పుడొకటి అప్పుడొకటి చొప్పున ఒకటే అరా వాక్కులు దానం చేసూఉంటే వాక్కులకున్న సప్పటికి తరిగేను" అన్నాను

"దానం మరి ఎలా ఇస్తే వీలుగా ఉంటుంది?" అన్నాడు సుందరం

"ఆ కథ ఉత్తరభాగం విను ఎలాగో నీకి తెలుస్తుంది. ఇది భారతంనాటి కథ అప్పుడు కర్ణుడ్ని పిలిచి "దానం చేయయ్యా ఈ ధాన్యాన్ని" అన్నారట వచ్చిన యాచకుణ్ణి "ఇదుగో సువ్వా రెండు బసాల తీసుకుపో ఇదుగో నువ్వా కొట్లో ఉన్న ధాన్యమంతా పట్టుకుపో" అంటూ అధోరణిలో పాలుగు ఉణాల్లో ధాన్యాన్నంతా దానం చేసేశాడట అదీ దాత లక్షణం" అన్నాను

"ఇలాంటి కథలకే మొత్తెగా వీ, ఎప్పటికప్పుడు మేము తలకాయలు బంధించిన ఒక సమావేశంలో ఎగలగొట్టకొని ఆలోచించి ఆలోచించి చివరికొక నిర్ణయానికొచ్చి అవసరమయినప్పుడు అవసరంపడిన వాక్కును మీకు ప్రసాదిస్తూఉంటాం అమాత్రం పెద్దరికం, పెత్తందారితనం మాకు ఉందని మీరు గ్రహించడం మన ఉభయులకూ మంచిది" అన్నాడు సుందరం

అవలింతకీ సుందరం యీ గొడవ మొదలెట్టింది. ప్రొద్దుటే పేపరో వచ్చిన ఒక వార్తచూసి సర్వమానవసౌభ్రాతృత్వంతో విలసిల్లే సుందరం ఇరాన్ రాజు షా తమపూర్వ వాల్తామామావుచ్చుకుని తెగ వాదించి తెగ మెచ్చుకున్నాడు ఆయనని "ప్రపంచపు పోకడని షా ఎంత అందంగా వివరిస్తున్నాడో చూడు పురోగమిస్తున్న దేశాలన్నింటిలోను స్త్రీ పురుషులతో పాటు సమాన ప్రతిపత్తి ఉండడం గమనించాడు అందుకే ఇరాన్ దేశస్త్రీలకు కూడ ఓటింగ్ హక్కును ప్రసాదించేసాడు" అని తనేమనిచేసినంతగానంగా గర్వపడ్డాడు.

పాతధమైన సంస్కరణను అరికార యుతంగా తీసుకు వచ్చేస్తుటికి అనేక స్త్రీలు ఎంతగానో ఆనందపడి రాజప్రాసాదం దగ్గర వేలాదిగా గుమికూడి తమ "షా"ని ఎంతగానో కొనియాడారట

అంతకు పూర్వమే ఏర్పాటయిన ఆర్థిక విమర్శ యాత్రకు సంబంధించిన ఒక సమావేశంలో స్త్రీల పట్ల జరుగుతున్న సాంఘిక దురన్యాయాలను ఖండించారట ఆయన సామాన్యంగా ఏ దేశంలోనైనా పార్లమెంట్ సభ్యులను ఎన్నిక చేసే వారి జాబితాలో పిచ్చివారిని వేలాలు దేసి శిక్ష అనుభవిస్తున్న వారిని జేర్చరు వారితోపాటు మూడవ తెగగా స్త్రీలను కూడా జేర్చడం అసందర్భంగా అసహ్యంగా ఉందని" షా తమ అభిప్రాయాన్ని వెల్లడించారట

నిజమే. ఏ మాత్రం ఇంగిత జ్ఞానమున్న వారి కైనా అలాగే అని పించితీరుతుంది నేటి ఆధునిక కాలంలో స్త్రీ పురుషులు తిడ్డరకూ సమాన అవకాశాలుండాలనేది నిర్వివాదాంశం అయితే అన్ని దేశాలలోను ఈ విషయం పూర్తిగా పరిష్కరించ బడకపోయినా కొనుకా ముందులుగా అన్ని చోటా దానికి సంస్కారం దొరికి తీరుతుంది

అందులో ఈ యుగంలో ప్రజాస్వామ్యానికే అదరండ ఎక్కువగా లభిస్తోంది ప్రజాస్వామ్య వ్యవస్థలో జనాభాలో సగానికి సగంగా ఉండే స్త్రీలు తగినంత శక్తి తీసుకోకపోయినా, వారికి తగిన అవకాశాలు కొరతపడినా మొత్తం వ్యవస్థే కుంటుపడి తీరుతుంది

—రమాదేవి

అదనపు శిస్తు చట్టం వల్ల రైతులకు కలిగే ఇబ్బందులు తొలగించడానికి యత్నం

జిల్లా కలెక్టర్ల, ఇంజనీర్ల, ప్రజాప్రతినిధుల సమావేశాన్ని త్వరలోనే ఏర్పాటు చేయనున్నట్లు రెవెన్యూ మంత్రి హామీ

కరీంనగర్, ఫిబ్రవరి 28

అదనపు శిస్తు చట్టాన్ని అమలు చేయడం వల్ల రైతులు ఎర్కొనవలసి వచ్చే సాధక బాధకాలను కూలంకషంగా చర్చించే నిమిత్తం జిల్లా కలెక్టర్ల ఇంజనీర్ల ప్రజాప్రతినిధుల సమావేశాన్ని రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే ఏర్పాటు చేయగలదని రెవెన్యూ మంత్రి శ్రీ యస్. ఈశ్వరచంద్రారెడ్డి గత శుక్రవారం ఇక్కడ ప్రకటించారు

కరీంనగర్ జిల్లా రైతులు కొందరు శ్రీ రామచంద్రారెడ్డి వద్దకు రాయబారం పెట్టిన సందర్భంలో వారితో మాట్లాడుతూ ఆయన పై విషయాన్ని తెలియజేశారు.

అదనపు శిస్తు చట్టంలోని లోటుపాట్లన్నిటినీ సద్దుబాటు చేయడానికి ప్రభుత్వం యత్నిస్తున్నదని మంత్రి అన్నారు

రక్షణనిధికి విరాళం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

రాజమండ్రి ఫిబ్రవరి 28

రాజమండ్రిలో సుశీతలకు పేరుగాంచిన మాదే బాలికోన్నత పాఠశాల విద్యార్థినులూ-ఉపాధ్యాయినులూ కలసి ఒక విరాళ సేకరణ ఏర్పాటు చేసి టిక్కెట్టు 1కి రు. 5-00ల చొప్పున 896 గురు ప్రేక్షకులకు టిక్కెట్లు అమ్మి అందువల వచ్చిన ఆదాయం రు 1980-00లకు మరొక రు 20-00లు చేర్చి, రు 2000-00 నిధిని చేర రక్షణ నిధికిగాను రాష్ట్రవిద్యాశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ సి. రామచందర్ కు సమర్పించారు

నిన్న ఈ సందర్భంలో జరిగిన సభకు రెవరెండు విలియం పి పియారీ అధ్యక్షత వహించారు పురవిద్యావేత్తలూ-ప్రముఖులూ పలువురిందు లో పాల్గొన్నారు

ప్రధానోపాధ్యాయిని కుమారి కగ్నెస్ విలీసోలమన్ చెక్కును డిప్యూటీ డైరక్టరుగారికి సమర్పించారు

ముఖ్య మంత్రులు 'సలహామండలులు' ఏర్పాటు చేసుకోవచ్చు

శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి వివరణ

న్యూఢిల్లీ ఫిబ్రవరి 28

పంజాబ్ ముఖ్యమంత్రి సలహామండలిని ఏర్పాటు చేయడంలో అనుచితమేమీ లేదని కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు రాజ్యసభలో అన్నారు.

పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్ సింగ్ కైరాన్ ఒక సలహామండలిని ఏర్పాటు చేయడం రాజ్యాంగ రీత్యా ఉచితమేనా అని కొందరు సభ్యులు ప్రశ్నించగా అందుకు సమాధానమిస్తూ శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి పై విధంగా అన్నారు

రాష్ట్రంలో పరిస్థితి ఎప్పటికప్పుడు తనకు తెలుపుతూ ఉండడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కానక సభ్యులతోకాని లేక ఇతరులతోకాని కమిటీలు ఏర్పాటు చేసికోవచ్చుననికూడా శ్రీ శాస్త్రి పేర్కొనారు.

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలలో 279మంది మృతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు ఫిబ్రవరి 28

1961-62 సంవత్సర కాలంలో సంభవించిన రోడ్డు ప్రమాదాలలో 279 మంది మండిలారు వారిలో 200 మంది లారీప్రమాదాలలో మృతిచెందారు. అంతకు ముందు సంవత్సరం లారీ ప్రమాదాలలో 248మంది మరణించారు.

1961-62 సంవత్సరంలో మొత్తం 986మంది వేర్వేరు ప్రమాదాల్లో మరణించారు

నేటినుండే బొగ్గు ధర హెచ్చింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28 (పి టి ఐ)

మార్చి ఒకటవ తేదీనుండి బొగ్గుధరటన్ను ఒక్కరికి 80 నయాపైసలు పెంచబడుతుందని గమలు ఇంధనం శాఖ మంత్రి శ్రీ కె డి మాలవీయ నేడు ప్రకటించారు.

ప్రపంచ ఆహార పథకానికి ఇండియా సహాయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28 (యు ఎన్. ఐ)

ఐదు లక్షల రూపాయలు విలువ చేసే పంచదార కొయాకు ఎడు టాపలు మొదలైన సరుకులను ప్రపంచ ఆహార పథకానికి విరాళ మిచ్చేందుకు గాను ఇండియా బాగ్దాదు తెలిపింది.

ఐక్యరాజ్యసమితి ఆహార వ్యవసాయ సంస్థ సంయుక్త అధ్యక్షుడ్యాన ఈ పథకం నిర్వహించ బడుతున్నది

ఈ పథకం ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ శ్రీ లోరెమా నిన్న ఇక్కడికి వచ్చారు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రితో ఆయన ఈ విభాగాన్ని గురించి చర్చించారు

గత నవంబరులో ఈ ప్రపంచ ఆహార పథకం ప్రారంభ మైంది మూడేళ్లపాటు ప్రయోగాత్మక ప్రాతిపదికపై పని చేస్తుంది దీనికు సర్వీసులు పగదు రూపేణా ఈ మొత్తం శాఖానికి 90 మిలియన్ డాలర్ల మేరకు ఈ పథకానికి నిధులు ఉన్నాయి

రక్షణనిధి వసూళ్లలో వొత్తిడి

లోకసభలో విమర్శ

న్యూఢిల్లీ ఫిబ్రవరి 28

జాతీయ రక్షణనిధి వసూలు చేయడంలో ఒత్తిడి తీసుకొని వస్తున్నారని నేడు లోక సభలో పలువురు సభ్యులు ఫిర్యాదు చేసారు,

రక్షణనిధికి ఇచ్చే మొత్తాలను ఆయా దానాలు ఇచ్చి కంగానే ఇస్తూఉన్నారని నిధి వసూళ్లలో ఒత్తిడి తీసుకొని రావడం లేదని ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ అన్నారు

ఒత్తిడి తీసుకొని వస్తున్నారనిఫిర్యాదులు అందినప్పుడు వాటిని విచారిస్తామని కూడా ఆయన అన్నారు.

ఫిబ్రవరి నెల 23వ తేదీ వరకు 45 28 కోట్ల రూపాయలు 15 67 169 గ్రాముల బంగారం రక్షణ నిధికి అందిందని ఆర్థికశాఖ ఉప మంత్రి శ్రీ భగవత్ తెలియ చేసారు.

ఫరాకాబ్యారేజి నిర్మాణానికి స్వస్తిచెప్పే ప్రసక్తి లేనేలేదు

పార్లమెంటులో ఇరిగేషన్ మంత్రి స్పష్టీకరణ

న్యూఢిల్లీ ఫిబ్రవరి 28

పశ్చిమ బెంగాల్ లో గంగానదిపై ఫరాకా బ్యారేజి నిర్మాణాన్ని 1970 నాటికి పూర్తి చేయడానికి ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఉన్నదని కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తిశాఖా మంత్రి శ్రీ హాఫీజ్ మహమద్ ఇబ్రహీమ్ నేడు పార్లమెంటులో పునరుద్ఘాటించారు.

రివల్యూషనరీసోషలిస్టుపార్టి సభ్యుడు శ్రీ త్రిదిప్ కుమార్ చౌదరి ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ హాఫీజ్ మహమద్ ఇబ్రహీమ్ పై విధంగా పునరుద్ఘాటించారు,

ఫరాకా బ్యారేజి నిర్మాణాన్ని ప్రభుత్వం తలపెట్టడానికి అనేక కారణాలు ఉన్నవని ఆయన అన్నారు. కలకత్తా రేవులో ఒండ్రు పేరుకోవడం ఇందుకు ముఖ్య కారణాలలో ఒకటి అని కూడా మంత్రి అన్నారు

రైల్వే ప్రణాళిని నిర్మించే దృష్ట్యా ఫరాకాబ్యారేజి నిర్మాణాన్ని ప్రభుత్వమను కొంటున్నదనే ఈ వార్తలు అసత్యమని కూడా ఆయన అన్నారు.

చోరులపై గోల్డ్ కంట్రోల్ నిబంధనల ప్రభావం

హైదరాబాద్, ఫిబ్రవరి 28

గోల్ కంట్రోల్ ఉత్తర్వులు అమలు చేసిన తరువాత బంగారం నగలపైన బంగారంపైన, దొంగలకు పూర్తిగా మోజు తగ్గిపోయింది ఇటీవల నగరంలో దొంగతనాలు పరిశీలిస్తే దొంగలు బంగారానికి బదులు ఇతరవస్తువులనే ఎక్కువగా చేజిక్కించుకొన్నట్టు తెలుస్తున్నది.

కాంబోడియాకు చైనా మద్దతు

ఇకపై ఎందుకూడా కొనసాగి చగలమని పెకింగ్ హామీ

పెకింగ్ ఫిబ్రవరి 28

కాంబోడియా సార్వభౌమ ప్రతిపత్తికి స్వాతంత్ర్యానికి తాటస్థానికి భంగం కల్గకచేయడానికి సామ్రాజ్య వాదులు, వారి అనుచరులు చేస్తున్న యత్నాలను ఖండిస్తూ కాంబోడియాను ఇంతకు పూర్వం వలెనే ఇకముందు కూడా సమర్థించగలవని చైనా నిన్న ప్రకటించినది

కాంబోడియా రాజ్యాధినేత విస్సన్ సిహానౌక్ చైనా పర్యటన ముగించుకుని సంబేశానికి వియన మె వెళ్ళమున్న తరుణంలో ఉభయదేశాల సంయుక్త ప్రకటనలో చైనా పైవిధంగా పేర్కొన్నది

హాంగ్ కాంగ్ ఫిబ్రవరి 28(ఎ ఎఫ్ పి)

కాంబోడియా ప్రభుత్వాధినేత ప్రిన్స్ సిహానౌక్, చైనా వాయకుల మధ్య ఇటీవల పెకింగ్ లో జరిగిన సంభాషణలలో అగ్నేయాసియా ప్రాంతం ముఖ్యంగా చైనా భారత సరిహద్దు సమస్యను గురించి వారు చర్చించినట్లు నిన్న పెకింగ్ లో విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో ఉన్నట్లు నేడు చైనా వార్తా సంస్థ ప్రకటించింది

చైనా ప్రెసిడెంట్ లీకోవాలీ ప్రధాని చౌఎన్-లైలు ప్రిన్స్ సిహానౌక్ తో సంభాషణలు జరిపారని ఈ వార్తా సంస్థ తెలిపింది

చైనా భారత సరిహద్దు వివాద సమస్యను శాంతియుతంగా పరిష్కరించు తూ కాంబోడియాను తమ పూర్వ నిర్ణయం మారబోదని చైనా వాయకులు తిరిగి స్పష్టంచేసారని ఈ ప్రకటనలో ఉన్నది

చైనా స్వయం నిర్ణయంపై యుద్ధ విరమణరేఖ సైన్యాలను ఉపసంహరించి నందుకు ప్రిన్స్ సిహానౌక్ చైనాను అభినందించారని కాంబోడియాకు మిత్ర దేశాలైన ఈ రెండు పెద్ద రాజ్యాలు [చైనా, భారత దేశం] ప్రత్యక్ష సంభాషణల ద్వారా తమ సరిహద్దు సమస్య విషయమై సంతృప్తికరమైన పరిష్కార మార్గాన్ని కనుగొన గలరని కాబోలు శిస్తున్నామని ఆయన తన్నట్లు కూడా ఈ ప్రకటనలో ఉంది

ఆహార కల్తీ నిరోధానికి మరికొన్ని ముసాయిదా చట్టాలు

ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్టు డాక్టరు సుశీలానయ్యర్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28

ఆహారపదార్థాలలో కల్తీని అరికట్టడానికి కొన్ని ముసాయిదా చట్టాలను రూపొందించినట్లు తెలిపారు. కేంద్ర ఆరోగ్య శాఖామంత్రి డాక్టర్ సుశీలానయ్యర్ నేడు లోక్ సభలో తెలియచేసారు.

సాధ్యమైనంత త్వరలో ఈ చట్టాలను ప్రవేశ పెట్టగలమని కూడా ఆయన అన్నారు.

దండకారణ్య అభివృద్ధి పథకం నివేదిక

ప్రభుత్వానికి అందినట్టు మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ ఫిబ్రవరి 28

దండకారణ్య ప్రాజెక్టుల అభివృద్ధికి సంబంధించిన నివేదికను ప్రభుత్వానికి అందినదని ఈ నివేదికను పరిశీలిస్తున్నమని వర్క్స్ హౌసింగ్ నిర్మాణ పునరావాస శాఖల మంత్రి శ్రీ మెహర్ చంద్ ఖన్నా నేడు లోక సభలో తెలియ చేసారు

ఉద్యోగులు మానవతా దృక్పథం అవలంబించాలి

శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్ ఉద్బోధ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఫిబ్రవరి 28

ఆరోగ్య వైద్యశాఖ ఉద్యోగులు మానవతా దృక్పథానికి ప్రాధాన్యం ఇవ్వాలని విద్యుత్ సరఫరా కమ్యూనికేషన్ మంత్రి శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్ ఇక్కడ ఉద్బోధించారు

ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య, వైద్యఉద్యోగుల సంఘం ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన "అడ్ మిలాన్" ఉత్సవంలో మంత్రి ప్రసంగిస్తూ పై విధంగా చెప్పారు.

తెలంగాణా ప్రాంతీయసంఘం ఛైర్మెన్ శ్రీ టి సాయిగ్రీశాఖారి అధ్యక్షత వహించారు.

రాష్ట్ర సంక్షేమశాల సలహా బోర్డు ఆధ్యక్షులు భద్రాచలం పర్యటన

(ఆంధ్రభూమి విలేఖరి)

భద్రాచలం, ఫిబ్రవరి 28

రాష్ట్ర సంక్షేమ సలహా బోర్డు అధ్యక్షురాలు శ్రీమతి శ్యామలాదేవి బోర్డు మెంబరులతో కలసి యిక్కడకు వచ్చిన సందర్భంలో అత్యవసర పరిస్థితి సంక్షేమం నిమిత్తం యిచ్చే ఆర్థిక సహాయం కొంత వరకు తగే మాదనలు తెలిపారు అయితే ముఖ్యమయిన సంక్షేమ పనులు మాత్రం కొనసాగగలవో అని తెలియజేసారు

కొత్తగూడెంలోని సంక్షేమ కేంద్రాలను కూడా అవే సందర్శించారు.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28

రాజఘాట్ వద్ద గాంధీస్మారక నిర్మాణం తొలిదశ నూర్చి కొలాళ్ళరుకు చాలావరకు పూర్తికాగలదని కేంద్ర వర్క్స్ గృహనిర్మాణ సప్లయిశాఖ మంత్రి నేడు లోకసభలో తెలిపారు

శ్రీ రామకృష్ణపరమహంస జయంతి

రాజమండ్రి, ఫిబ్రవరి 28

శ్రీ రామకృష్ణ పరమహంస వారి 127 వ జయంతి, సోమవారంనాడు రాజమండ్రిలోని శ్రీ రామకృష్ణ మఠములో-ఆచార్య వామిశ్ల వెంకటేశ్వరుల అధ్యక్షతన జరుపబడెను. వారు ఈ సందర్భంలో పేపాసమితిలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ హిందూమతాన్ని ప్రపంచ దృక్పథము సమన్వయ పరిచి వివరించి నకుమవారికి కృతజ్ఞులు శ్రీ రామకృష్ణులన్నారు. వారి పతిమటి శారదామాత అతళ్ళ హిందూమహిళ అన్నారు.

డాక్టర్ గొల్లకోట సూర్యనారాయణ మూర్తి (పొగాకు పరిశోధనా సంస్థ అధిపతి) ప్రసంగిస్తూ యీ కాలంలో ప్రపంచంలో ఉద్భవించిన అద్భుత వ్యక్తిత్వంగల మహా మనిషి భగవత్సాక్షాత్కారం పొందిన వ్యక్తి శ్రీ రామకృష్ణులన్నారు.

శ్రీ వైమలిశాయవరావు పరమహంసవారి జీవిత విశేషాల వివరించారు

FORM IV

Rule 8 of the Registration of Newspaper (Central) Rules 1956

1. Place of Publication: THE DECCAN CHRONICLE PRESS, 36, Sarojini Devi Road, Secunderabad (Andhra Pradesh)
2. Periodicity of its publication: Daily—'ANDHRA BHOOMI'
3. Printer's Name, Nationality, Address: Shri K R Pattabhiram B A, Indian, Hindu, 281, Marredpally, Secunderabad (A P)
4. Publisher's Name, Nationality, Address: Shri K R Nandagopal, L.M E E, A M M E A., Indian Hindu, 281, Marredpally, Secunderabad, (A P)
5. Editor's Name, Nationality, Address: Shri Gora Sastri, Indian Hindu, 49, Jeera, Secunderabad-(A P.)
6. Names and addresses of individuals who own the newspaper and partners or shareholders holding more than one per cent of the total capital
   1. Shri K R Nandagopal, L M E E, A M M E A, 281, Marredpalli Secunderabad.
   2. Shri K R Pattabhiram, B A., 281, Marredpalli Secunderabad.
   3. Dr K R Vittal Rao, M B B S, 281, Marredpalli, Secunderabad.
   4. Shri K R Vishnu, B A, LL B, 281, Marredpalli, Secunderabad.
   5. Shri K R. Govindaraj, B Sc, Eng (Ptg. Tech) Germany, 281, Marredpalli, Secunderabad.
   6. Shri A P Nagaratnam, B A., 53, Marredpalli, Secunderabad.

I, K R Nandagopal, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief

Dated. Feb. 28, 1963.

(Sd.) K. R. NANDAGOPAL, Publisher.

పోచంపాడు, శ్రీశైలం ప్రాజెక్టుల సత్వర నిర్మాణం

బడ్జెట్‌పై అసెంబ్లీ చర్చలో సభ్యుల అభ్యర్థన

హైదరాబాద్ ఫిబ్రవరి 28

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికంగా వెనుకబడడానికి కేంద్ర ప్రభుత్వమే కారణమని అసెంబ్లీలో బడ్జెట్ చర్చ సందర్భంలో నేడు శ్రీ పి వరప్రసాద్ రెడ్డి ఆరోపించారు.

అత్యవసర పరిస్థితి దృష్ట్యా, వ్యవసాయరంగాభివృద్ధికి అధికమైన ప్రాధాన్యతను ఇచ్చినందున, పారిశ్రామికాభివృద్ధికే కాక వ్యవసాయాభివృద్ధికి కూడా పోచంపాడు శ్రీశైలం ప్రాజెక్టుల నిర్మాణం పనిని కేంద్రప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని అన్నారు

తెలంగాణాలో మిగులు మొత్తం 12 కోట్ల రూపాయలన పోచంపాడు ప్రాజెక్టు నిళ్ళజాబు పనులకు మునిసిపాలిటీలకు కేంద్రమిచ్చిన రుణాల డ్రైనేజి పథకాలకు, ఈ ప్రాంతంలోని యితర అభివృద్ధి పథకాలకు వినియోగించాలని శ్రీ వరప్రసాద్ రెడ్డి కోరారు.

అదిలాబాద్ జిల్లా స్వర్ణపల్లెకు పథకపు బకుణను చురుకుగా కొనసాగించాలని, ఈ పథకాన్ని 1959 లో ప్రారంభించి నప్పటికీ యింతవరకు దీని మీద 8 లక్షల రూపాయలను మాత్రమే ఖర్చు పెట్టారని అన్నారు

దీని క్రింద 11 వేల యకరాలు సాగవుతుందని శాసిస్తున్నారు

ఈ ప్రాంతంలో చాలా వెనుకబడిన తెగల అభివృద్ధి నిమిత్తం ఈ రెండు పథకాలను తలపెట్టినందున, వీటి నిర్మాణం త్వరితంగా పూర్తిచేయాలి అని అన్నారు.

నల్లగొండ జిల్లా నదరారిగ్యాపారపుల వల్ల ధాన్యం ధరలు అధికంగా పెరిగిన విషయమై ప్రభుత్వం శ్రీ పి సుబ్బయ్య [పి డి యల్ యఫ్] ఆందోళన వ్యక్తపరిచారు.

విద్య అభివృద్ధి పనులనిమిత్తం పెద్ద మొత్తాలు ఖర్చు చేస్తున్నారని దీని వల్ల సత్ఫలితాలు కలగాలంటే ప్రభుత్వము ఒక నిర్దిష్టమైన ధరల విధానాన్ని అవలంభించాలని అన్నారు

నిరాదుబాణాలను వేలంపద్ధతిని నడిపి వస్తేకే, నిరాపేరుతో కల్లు అమ్మకం స్వేచ్ఛగా కొనసాగుతుందన్న భయాన్ని శ్రీ కె. అప్పల నాయుడు [యు డి యఫ్] వెలిబుచ్చారు. దీనివల్ల పోలీసుశాఖ మంత్రం లాభపడగలదని అన్నారు

ఆర్థిక సంవత్సర ప్రారంభాన్ని మార్చి 1 వ తేదీనుండి జూన్ 1 వ తేదీకి మార్చాలని ఒక సభ్యుడు కోరాడు

పారిశ్రమలకు ఇళ్ళ స్థలాలను కేటాయించడంలో జరుగుతున్న అవకతవకలను గురించి కాంగ్రెస్ సభ్యుడు శ్రీ వి రామారావు వివరించారు

ఇళ్ళస్థలాల కేటాయింపు విషయంలో హరిజనులకు ప్రాధాన్యతను యివ్వాలని శ్రీ పి రామారావు [పి డి యల్ యఫ్] అన్నారు.

వంశధారమీద నిర్మిస్తున్న గొట్టా రిజర్వాయిర్ నిర్మాణాన్ని త్వరితంగా పూర్తిచేయాలని సభ్యుడు శ్రీ ఎ. పాపారావు [కాం] అన్నారు

నిరాదుబాణాల వేలంపాటద్వారా కల్లు అమ్మకానికి అవకాశం కల్పించే చట్టం ఉద్యోగనిషేధాన్ని రద్దు చేసే బాగుంటుందని సభ్యుడు శ్రీ ఆర్. వారాయణరెడ్డి [స్వ] అన్నారు

జేగంపేటవద్ద సచివాలయ భవన నిర్మాణపు ప్రతిపాదనను విరమించినట్లు ప్రకటించినప్పుడు బడ్జెట్ లో దాని నిర్మాణానికి 5 లక్షల రూపాయలను ప్రభుత్వం ఎందుకు కేటాయించిందో తెలుసుకొనగోరుతున్నామని సభ్యుడు శ్రీ వి రామదేవ్ (కాం) ప్రశ్నించారు

అదేవిధంగా మంత్రుల నివాస భవనాల నిర్మాణానికి కేటాయించిన రు 2.84 లక్షల రూపాయలుకూడా అనవసరమని అన్నారు.

జంటనగరాలలో నిరుద్యోగ సమస్యను నిర్మూలించేందుకై కేటాయించిన 10 లక్షల రూపాయలలో విడించిన కోతను పునరుద్ధరించాలని అన్నారు.

నగరంలోని విచ్చగాండ్రు కష్టరోగుల సమస్యను పరిష్కరించడానికి కూడా తర్కులు గైకొనాలని అన్నారు

పశుపాలనా ప్రాముఖ్యాన్ని పెంచలంచగొండితనాన్ని నిర్మూలించాల్సిన సమయంఆసన్నమైందని శ్రీ జి మల్లారెడ్డి (యు డి యఫ్) అన్నారు

ప్రభుత్వ నిర్వహణలో జరుగుతున్న దుబారాను తగ్గించాలని రక్షణనిధి పేరణలో జరుగుతున్న అవకతవకలను నివారించాలని వి వి యల్. నారాయణ (ఇండి) అన్నారు.

విజయనగర ప్రాంతంలో చిన్న నీటి వనరుల పథకాల పనులను హరిజనులకు ఇళ్ళస్థలాల పేకరణను త్వరితంచేయాలని శ్రీ జి సూర్యనారాయణ [కాం] కోరారు

బడ్జెట్ అంచనాల ప్రకారం పన్నుల భారం పెరుగుతుందని రక్షణ నిధి సమాళ్ల విషయంలో పత్తిడివలికి రాదని ధనవంతుల వద్దనుండి నిధికి ఎక్కువ మొత్తాలను వసూలు చేయాలని తాము అభిప్రాయ పడుతున్నట్లు సభ్యుడు శ్రీ గురుస్వామిరెడ్డి (పి. డి యల్. యఫ్) అన్నారు.

గోదావరి పైన ఒకటవకట్టను నిర్మించాలని తూర్పు గోదావరి జిల్లా ప్రజలు కోరుతున్నారని గోదావరిపై రైలు వంతెనను నిర్మించాలని సంకల్పించారు గనుక, అనకట్ట, రైలువంతెనను నిర్మించేందుకు అనువుగా ఒక సమీకృత పథకాన్ని రూపొందించాలని శ్రీ పి హెచ్. గంగిరెడ్డి (50) అన్నారు.

కె సి కెనాల్ ప్రాంతంలోని ప్రజలకు అభివృద్ధి పన్నుమండి మినహాయింపును యివ్వాలని శ్రీ పి. వి. కృష్ణారెడ్డి [కె. డె] సూచించారు.

నల్లగొండ జిల్లాలోని వ్యవసాయపు పనులకు విద్యుచ్ఛక్తిని సరఫరా చేయాలని శ్రీ ఎ. రామదేవరావు [50] కోరారు.

రక్షణనిధి వసూళ్ళను గురించి చేసిన విమర్శనలు న్యాయమైనవి కావని, నల్గొండ జిల్లాలో పోలీసు స్వచ్ఛందంగా రక్షణనిధికి విరాళాలను సమర్పించారని అన్నారు

శ్రీయుతులు జి. వెంకయ్య[కాం], ఎ వెంకటేశ్వరరావు [పి డి యల్ యఫ్] జి రామయ్య [కాం] లు బడ్జెటన గురించి వివరించారు.

రక్షణ నిధికి ఉదారంగా విరాళాలను సమర్పించారని ప్రభుత్వం దుబారాను నివారించాలని శ్రీ జి విఠల్ రావు [పి.డి యల్ యఫ్] అన్నారు.

ధాన్యం ధరలు పెడిపోకుండా నివారించాలని శ్రీ కాశాని వెంకటరత్నం (కాం) కోరారు పథకోదయం గంటకు 8-30 నిముషాలకు బాయిదా పడ్డది.

బడ్జెట్‌పై వ్యాఖ్యలు

(1వ పేజి తరువాయి)

వాగా తగ్గించడం ద్వారా పన్నులపై పన్నుల భారాన్ని తక్కువ చేయాలని వారు అభిప్రాయపడ్డారు. పారదర్శకం అధికమైనదనివారు అభిప్రాయపడ్డారు

"సోషలిజానికి విరుద్ధంగానూ" పెట్టుబడిదారులకు అనుకూలంగాను "దిగ్భ్రమకలిగించేదిగా ఉన్నదని కొందరు వ్యాఖ్యానించినప్పటికి క్లిష్ట పరిస్థితిని తట్టుకొనడానికి మంచిదని చేశారనికూడా కొందరు అన్నారు

శ్రీ ఏ-కె గోపాలన్ వ్యాఖ్య

"అత్యవసర పరిస్థితి పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విధంగా చేస్తుందని అనుకున్నదే ఇప్పటికే దారిద్ర్యంతో కుంగిపోతున్న క్రింది తరగతి భారాన్ని ప్రభుత్వం మళ్ళీ భారాన్ని పూర్తిగా మోపింది కేంద్రం రాష్ట్రాలు విధించే పన్నుల ఫలితంగా ప్రభుత్వ ఆర్థిక విధానానికి సమన్వయస్థితి సంఘటన నేర్పడుతుంది" అని కమ్యూనిస్టు పక్ష నాయకుడు శ్రీ ఎ కె గోపాలన్ వ్యాఖ్యానించారు

"ఈ బడ్జెట్ లో సమానత్వమన్న మాటకు ఒక్క శ్యాగవిషయంలో తప్ప మరే విషయంలోనూ అర్థమున్నట్టే కనిపించడం లేదు" అని కమ్యూనిస్టు పక్ష ఉపనాయకుడు ప్రొఫెసర్ హీరేన్ ముఖర్జీ వ్యాఖ్యానించారు.

"అత్యవసర బడ్జెట్‌ను ప్రతిపాదిస్తారని అనుకొన్నదే కాని వ్యయకర్తవంతం పనులు పొదుపుచేసిఉంటే అందరికీ ఆమోదయోగ్యంగా ఉండేది" అని పార్లమెంటులోని కాంగ్రెస్ పార్టీ ఉపనాయకుడు శ్రీ హరి కృష్ణ మహతాబ్ అన్నారు.

ప్రస్తుత పరిస్థితిదృష్ట్యా ప్రజలు త్యాగాలు చేయాలని మొరార్జీ ఉద్బోధ

న్యూఢిల్లీ ఫిబ్రవరి 28

ఈనాటి లోక్ సభలో 1968.64 వ సంవత్సరపు కేంద్రప్రభుత్వ బడ్జెట్‌ను సమర్పిస్తూ, దేశరక్షణ శక్తిని పెంపొందించుకోవలసిన అవశ్యకతను ప్రధానంగా దృష్టిలోవుంచుకొని వచ్చే సంవత్సరపు బడ్జెట్టును తయారు చేయడమయిందని కేంద్ర ఆర్థికమంత్రి, శ్రీ మొరార్జీ దేశాయి అన్నారు ఇప్పుడు ముగియబోతున్న సంవత్సరంలో దేశం మరో సవాలును ఎదుర్కొనవలసి వచ్చిందనీ ఆయన చెప్పారు. "దేశరక్షణ దృష్ట్యా మనం యిప్పుడు ఎదుర్కొంటున్న కొత్త పరిస్థితిని గురించే నేను యిప్పుడు హెచ్చుగా ప్రస్తావించ దలుచుకున్నాను అన్నారు శ్రీ మొరార్జి దేశాయి. జరగుతున్న సంవత్సరంలో రక్షణశాఖ బడ్జెటు అంచనాలు రూ. .74 కోట్లు అని, సవరించిన అంచనాలు రూ 805 కోట్లు అనీ వచ్చే సంవత్సరానికి తాము రక్షణశాఖ పద్దులకింద రూ. 837 కోట్లు కేటాయించ ప్రతిపాదించానని ఆర్థికమంత్రి తెలియజేశారు

రానున్న సంవత్సరానికి, ప్రస్తుత పద్దుల స్థాయిదృష్ట్యా ఆదాయం రు 1555. 8 కోట్లు రాగలదనీ వ్యయం రు 1862 40 కోట్లు పుడగలదనీ కాగా రివిన్యూశాఖలో రు 266 67 కోట్లు లోటు ఏర్పడగలదని ఆర్థికమంత్రి తెలియజేశారు

వర్తమాన సంవత్సరంలో ఆదాయం తొలి అంచనా రు. 1880 98 కోట్లు కాగా కాజా సూచనలు పట్టి ఆ మొత్తం రూ. 1500 కోట్లకు పైగా పెరుగగలదని, వ్యయం కూడా రు. 1881.66 కోట్లనుంచి రు. 1822.81 కోట్లకు పెరగగలదనీ, రివిన్యూ శాఖలో లోటుమొత్తం అంచనా మొత్తమైన రు 72 లక్షలనుంచి రు 22 06 కోట్లకు పెరగగలదని కూడా ఆయన తెలియజేశారు రక్షణ కార్యకలాపాలకే ముందు అంచనా వేసిన మొత్తం కంటె రు. 118 కోట్లు యెక్కువ కేటాయించవలసి వచ్చినదనీ వర్తమాన సంవత్సరానికి రెవిన్యూ బడ్జెటులోని మొత్తంమీద అసంతృప్తికరంగా లేదని చెప్పవచ్చునని శ్రీ మొరార్జీ దేశాయ్ తెలిపారు

ఆదాయం రు: 119 కోట్లకు పైగా పెరిగిందనీ, అందులో రు. 75.70 కోట్లు మూడు ముఖ్యమైన పద్దులక్రింద లభించగలవని ఆయనలెక్కించారు యంత్రాలు దిగుమతి పెరగడంవల్ల కస్టమ్సు సుంకాలద్వారా వచ్చే ఆదాయం రు 24 కోట్లు పెరుగగల దన్నారు మన అభివృద్ధికృషి పీర్వకరం అయిన దన్న విషయాన్ని యిది ప్రతిబింబింపచేస్తున్నదన్నారు. కేంద్ర ఎక్సైజ్ డ్యూటీక్రింద ఆదాయం రు, 81.67 కోట్లు పెరగటానికి కారణం ఉత్పత్తి క్రమంగా పెరగటం, ఎక్సైజ్ వస్తువులు ముఖ్యంగా వంతచార ఇనుము ఉక్కు వస్తువులు మోటారు స్పిరిట్ క్రమంగా ఎక్కువగా విడుదల చేయబడడం అయివుంది. ముందుగా యివ్వబడే పన్నులు ఎక్కువగా తెల్లింతబడటం, డెవిడెండ్లు వడ్డీ జీతాలు తెల్లింతబడే చోట ఎక్కువగా అవు పన్నులుకావటం మూలకంగా కార్పొరేషన్, పన్ను ఆదాయపు పన్నుల క్రింద రూ 19 20కోటు అదనంగా లభించింది అప్పులను ముఖ్యంగా రాష్ట్రాల నుండి ఎక్కువగా వసూలుచేయడం ఇనుము ఉక్కు పన్ చార్జి, పి. ఎల్. 480 గ్రాంటు. అత్యయికవసర పన్నూ దరణభీమా అన్న మూడింటిలోను ఎక్కువ వసూళ్ళు కొనసాగించబడటం మూలకంగా ఆదాయం పెరిగిందనీ ఆయన చెప్పారు. అభరువు తెలిపిన మూడు అంశాలవిషయంలో అదనపుకు ఆయా విధులకు ఖర్చు అంచనాలలో తగు పర్యాట్ల మూలకంగా, మార్పుకు మైనదని గూడ ఆయన అన్నారు

ఇక ఖర్చుల విషయంలో ప్రధానమైంది రక్షణ పేరన ఖర్చు అధికం కావటం అని ఆర్థిక మంత్రి చెప్పారు. రక్షణ విషయంలో రెవెన్యూ ఖర్చు యిప్పుడు రూ 451 81 కోట్లు దాటవుంటుందని అంచనా వేయబడింది. ఇది మొదటి అంచనాల కంటె రూ 108.44 కోట్లు అధికం, శాఖ పొరభర్చుగూడా రూ82 22 కోట్లు పెరిగింది. ఈ పెరుగుదలకు ముఖ్యకారణంపైన పేర్కొన్న మూడు పద్దులకు దపం కేటాయించడం అయివుంది. ఆ పెరుగుదల రు. 28.5 కోట్లుగా వుంది. కేంద్ర ఎక్సైజు సుంకాల మూలంగా వచ్చే ఆదాయం పెరగడంతో రాష్ట్రాలకాటా రూ 10.55 కోట్లు పెరుగుతుంది పరిహారపు ప్రాంతాలకు గనే ఏర్పాట్లు చేయడానికిగాను రూ 6.25 కోట్లు అదనంగా కేటాయించ వలసి వచ్చింది ఇల్లా అయ్యే అదనపు ఖర్చు కొంతవరకు ఋణ సహాయం క్రింద ఆదాఅయ్యే రూ 1 87 కోట్లు సాంఘిక అభివృద్ధి పర్వమల క్రింద ఆదాఅయ్యే రూ 11.48 కోట్లు సొమ్ము మొత్తం మూలంగా మరికొంతవరకు భర్తీ చేయబడుతుంది. ఇందులో ఇనుము ఉక్కులపై విధించే సర్ ఛార్జి బదిలీ ఏర్పాటు మినహాయించబడింది.

వచ్చే సంవత్సరపు పెట్టుబడి వ్యయం రూ 827 కోట్లు వరకూ ఉండగలదని అంచనా వేయబడిందని ఆర్థిక మంత్రి అన్నారు. ఈ మొత్తం వర్తమాన సంవత్సరపు సవరించిన అవసరాలకు కావలసిన దానికంటే రూ 284 కోట్లు ఎక్కువ రక్షణ శాఖ పెట్టుబడి ఖర్చు రూ 106 కోట్లు పెరిగింది. హిందూస్థాన్ ఉక్కు కర్మాగారం పెట్టుబడి ఖర్చు రూ 35 కోట్లు దేశంలో జరిగే సేకరణతో పాటు బయట నుంచి అహారధాన్యాల కొనుగోలుకు అయ్యే నికరపు ఖర్చు మూలంగా రూ 80 కోట్లు. రైల్వేల పెట్టుబడిఖర్చు రూ 15 కోట్లు తంతిపాలా శాఖ పెట్టుబడి ఖర్చు రూ 13 కోట్లు, జాతీయ రహదారులపై పెట్టుబడి ఖర్చు రూ 15. కోటు అణుశక్తి శాఖ మూలంగా రూ 8 కోట్లు, పౌర వాయు సంఘం మూలంగా రూ 9 కోట్లు, ఔషధాల సంస్థమూలంగా రూ 5 కోట్లు పెరిగింది.

ప్రస్తుత సంవత్సరానికిగాను పెట్టుబడికి సంబంధించిన బడ్జెట్ రూ 593 కోట్లు వరకు ఉండగలదని అంచనా. అనేక మార్పుల ఫలితంగా ఇది ఒక కోటి రూపాయలు పెరిగింది రక్షణ పద్దుక్రింద పెట్టుబడి వ్యయం రూ 20 కోట్లు పెరుగుతుంది. ఆనుబు కార్యక్రమం మరింత సాగితే, రైల్వేలు హిందుస్థాన్ స్టీల్ సంస్థ, భారీ ఇంజినీరింగు కార్యాలేమలకు అదనంగా రూ 21 కోట్లు కేటాయించ వలసి వుంటుంది అయితే, యీ పెరుగుదలల మూలకంగా అదనపు ఖర్చుకు, అనేక పద్దుల క్రింద అదా అయిన మొత్తం పరిపోతుంది వాటిలో కొన్ని యిని. ఆహారపు కొనుగోలు రు 14 కోట్లు. చమురు, సహజ వాయు సంస్థ రు 5 కోట్లు జాతీయ బొగ్గు అభివృద్ధి సంస్థ ఫలితాల జారేజ్ పరిహారపు ప్రాంతాలలో రోడ్లు - తలా రూ 4 కోట్లు ఎరువుల సబ్సిడీ - రూ 2 కోట్లు

వచ్చే సంవత్సరపు బడ్జెట్ లో రాష్ట్రాలకు అప్పులిచ్చేందుకుగాను రు 541 కోట్లు కేటాయించారని ఆర్థికమంత్రి చెప్పారు మార్కెటు ఋణాలలో వాటి వాటా అయినరూ 100 కోటు కూడా అందులో చేరి వుంది ఇతరులకు అప్పులు రు. 175 కోట్లు అని అంచనా ఆర్థికమంత్రి తన ప్రసంగంలో చెప్పిన ప్రత్యేకాంశాలలో ఒకటి ఆయన ఏమిటంటే మంచి తెలివిగల విద్యార్థులకు ఆర్థిక సహాయం చేసేందుకు యూనివర్సిటీలకు మిగిలిన శాఖలనికి రు 9 కోటు కేటాయించడం. అధ్యాపక వృత్తిని స్వీకరించే వారికి ప్రత్యేకంగా అనుకూలమైన నియమ నిబంధనలు ప్రవేశపెట్టబడతాయి

జరుగుతున్న సంవత్సరంలో తొలి అంచనాల ప్రకారం రాష్ట్రాలకిచ్చే ఋణాల నిమిత్తం రూ 458 కోట్లూ, ఇతరులకిచ్చే ఋణాల నిమిత్తం రూ. 136 కోట్లూ కేటాయించారు ఈ మొత్తాలు, వరుసగా రూ. 528 కోట్లకూ, రూ. 142 కోట్లకూ పెరగగలవని అంచనా రాష్ట్రాలకు యిచ్చిన ఋణాలలో హెచ్చు మొత్తం రు 70 కోట్లు. ఏడు రాష్ట్ర ప్రభుత్వాలకు రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా నుంచి ఓవర్ డ్రాఫ్టుల్ తీసుకున్న మొత్తాలను తీరిచేయడానికి మంజూరు చేసిన అడ్వాన్స్ ఋణాల మొత్తమై వున్నది రాష్ట్రాల ప్రణాళికలకు ప్రణాళికలలో చేరని కార్యక్రమాల వ్యయానికిగాను కేంద్రం చెప్పకోడగిన మొత్తం రాష్ట్రాలకు యిచ్చినా, మూడవ ఆర్థిక విచారణసంఘం తీర్పు మేరకు కేంద్రం రాబోకు పన్నులలో వచ్చే వాటా గాంటులూ యిచ్చినా కొన్ని రాష్ట్రాలుతమ కాశాలోవున్న మొత్తం కంటె హెచ్చు మొత్తం బాడుకున్నాయని ఆర్థిక మంత్రి అన్నారు. ఈ ఎక్కువ బాడుకున్న మొత్తాన్ని తీర్చడానికి అంగీకరిస్తూ, ఆర్థిక విషయాలలో రాష్ట్రాలు గట్టి కట్టుదిట్టాలు చేయాలని అదనపు యిరవులను సమకూర్చుకోవాలని, ఆదాయాన్ని మించి ఖర్చు చేయకూడనీ ఆర్థిక మంత్రి ఖచ్చితంగా చెప్పారు ఇకముందు యిట్టి పరిస్థితి తిరిగి రాకుండా చూడాలన్నారు కూడ.

వచ్చే సంవత్సరం బడ్జెటులో ప్రణాళికా వ్యయం రూ. 1226 కోట్లు కేటాయించబడినదనీ, అందులో రు 196 కోట్లు రివిన్యూ, మిగిలిన రూ. 1030 కోట్లు ఋణాలతో సహా పెట్టబడి వ్యయమనీ ఆయన చెప్పారు దీనికి తోడు రైల్వేలనుంచి రు. 88 కోట్లు అయితే అది రూ. 240 కోట్లకు పెరిగింది గత రెండుసంవత్సరాలలోధరలు చెప్పకోడగినంతగా స్థిరంగాఉన్నప్పటికి రాబోయే సంవత్సరాలలో మన మెడు రోజులనిచ్చే ఈ లోటు విషయమై మనం మరపాటున ఉండడానికి వీలు లేదని ఆర్థిక మంత్రి అన్నారు

ఆర్థిక మంత్రి తమ ప్రసంగంలో సమర్థవంతమైన ఆర్థిక వ్యవసలో పన్ను విధింపు విధానం ప్రభుత్వ ఖజానాకు ఆదాయం చేకూర్చేందుకు వనరులను పెంపొందించడానికే కాకుండా ఆర్థిక వ్యవస అభివృద్ధి వేగాన్ని పెంపొందించడం, ఆర్థిక వ్యవస్థకు చెందిన వివిధ రంగాలలో వ్యత్యాసాలను తొలగించడం వంటి ఆశయాలను సాధించేందుకు ఆర్థిక విధానానికి సంబంధించిన పాదనగా కూడా ఉపయుక్త మవుతుందని అన్నారు ఆర్థిక రంగంలో మార్పుల మూలంగా ఉత్పన్నమైన కొన్ని అంశాల విషయమై ప్రత్యేక శ్రద్ధ వహించవలసిందిగా ఆయన కోరారు

పరిస్థితి ఖచ్చితంగా అన్నింటికంటె ముఖ్యంగా ఉత్పత్తిని పెంపొందించవలసిన అవసరం అభివృద్ధి వేగాన్ని శీఘ్రతరం చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని ఆయన అన్నారు. రక్షణకు, అభివృద్ధికి సంబంధించి పెరుగుతున్న అవసరాలు ఉత్పత్తికి పెంపుదల ప్రాతిపదికపై తప్ప మరో విధంగా తీర్చడానికి వీలులేదని ఆర్థిక మంత్రి సూచించారు. మొత్తం మీద ఉత్పత్తి పెంపొందించడంలో ఎక్కువ బాధ్యత ప్రయివేటు రంగంపై ఉన్నది. ఈ రంగంలో వ్యవస్థీకృత పారిశ్రామిక కార్మికులవే కాక కొన్ని మిలియన్ల మంది కర్షకులు, మేస్త్రీలు కూడా చేర్చారు. మన వ్యవసాయ రంగంలోనూ పెద్ద తరహా చిన్నతరహా పరిశ్రమల రంగంలోనూ ఉత్పత్తిశక్తి గరిష్టస్థాయికి పెంపొందింపచేయడానికి మనం అన్నివిధాలా కృషి చేయవలసి ఉందని ఆయన అన్నారు. వీలైనంత తక్కువ వ్యవధిలో పెట్టుబడి ఫలితాలు అందేటట్లుగా యిప్పుడు చేపట్టిన పథకాలూ కార్యక్రమాలూఅన్నిటినీ త్వరితంగానూ, సమర్థంగానూ, అమలుజరపడం ద్వారా పబ్లిక్ రంగం కూడా కృషి చేయవలసివుంది. చాలా పందత్సాలలో, విదేశమారకం అవసరాలకు విదేశీ సహాయం అందుతుంది. అయితే, పబ్లిక్ రంగంలో గాని, ప్రైవేటు రంగంలోగాని, మన కాపథకాలను త్వరితంగా అమలు జరపడానికి ఆర్థిక కారణాలు అడంకిగావుండనివ్వడం మంచిదికాదని ఆయన అన్నారు.

ఆర్థికమంత్రి ప్రాధాన్య మిచ్చిన రెండోఅంశం మన విదేశమారకద్రవ్యపరిస్థితి పీర్వత. మనచెల్లింపుల శేషంపై యిప్పుడేవున్న ఒత్తిడులకుతోడు,మరింత తక్కువవనరు మైన రక్షణ కాశాన్ని కూడా భరించవలసివుంది. అవసరమయితే సైనిక సామాగ్రికోసం, పరికరాలకోసం మనలను ఆదుకున్న మిత్రదేశాలకు, ముఖ్యంగా అమెరికా, బ్రిటనులకు భారతదేశపు కృతజ్ఞతను ఆర్థికమంత్రి యీ సందర్భంగావ్యక్తపరిచారు అయితే అంతకుదారంగానవాయిదా [illegible] మనవస్థితిని తగ్గించవలసి [illegible] రూ స్వీయ వనరులను గరిష్ట [illegible] సమీకరించేందుకు మన కృషి [illegible] చేయాలనీ ఆయన

(మిగతా 6 వ పేజీలో)

నైతిక విషయాల బోధనకు వీలుగా విద్యా విధానం

పాట్నా యూనివర్సిటీ స్నాతకోత్సవ సభలో రాజేంద్రప్రసాద సూచన

పాట్నా ఫిబ్రవరి 28 (పి టి ఐ)

చదువుకొన్న వారిలోనూ, చదువుకోని వారిలోనూ కూడా నైతిక ప్రమాణాలు పడిపోతున్న దృష్ట్యా నైతికవిషయాలను బోధించాలని మాజీ రాష్ట్రపతి డాక్టరు రాజేంద్ర ప్రసాద్ నేడు సూచించారు.

పాట్నా విశ్వవిద్యాలయ వార్షిక స్నాతకోత్సవ పథకం పంపిన విషయ పూర్వక సందేశం పాఠంలో ఆయన పై విధంగా సూచించారు.మత విశ్వాసం సడలడమే దీనికి కారణమని ఆయన అన్నారు

అవ్యవస్థత కారణంగా రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ ఈ స్నాతకోత్సవానికి హాజరు కాలేకపోయారు. అందువల్ల ఆయన ప్రసంగాన్ని బీహార్ అసెంబ్లీ స్పీకర్ శ్రీ ఎల్. ఎల్. సుతాంగ్ చదివారు.

పరులకు పక్షమ మార్యాన్ని చూపిస్తే అత్యవసర నైతిక పరిమాణాలను కూడా కాపాడగలరని ఆయన అన్నారు. నైతిక విషయాలు బోధించడానికి ఏర్పాట్లుగల విద్యావిధానం ద్వారా మాత్రమే ఇది సాధ్యమని ఆయన పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

చిట్ టెండర్ నోటీస్

ఈ దిగువ కట్టడపు పనులు చేయుటకై రిజిస్టర్డ కంట్రాక్టర్లు, ప్రసిద్ధి వహించిన సంస్థలవద్ద నుండి సీలువేయబడిన టెండర్లు కోరబడుతున్నవి. టెండర్లు వ్రాతిధానికి నియమిత మైన తేదీలలో సాయంత్రము 3-00 గంటలవరకు హైదరాబాద్ ప్రధాన కార్యస్థానంగా గల మెదక్ పి డబ్ల్యు.డి. సూపరింటెండింగ్ ఇంజనీరుగా రిజిస్ట్రీకరించబడును.

క్రమ సం.	పనుల పేర్లు	కంట్రాక్టు వద్దతి	బయానా ధనం మొత్తం	అగ్రిమెంట్ బాండ్ ప్రాయు సమయములో చెల్లించవలసిన సెక్యూరిటీ ధరావతు	పనిపూర్తి చేయవలసిన కాల పరిమితి	టెండరు పత్రముల ధర,అమ్మకపు పన్నుతో సహా	టెండరు స్వీకరించు తేదీ	టెండరు అమ్మకపు తేదీ
1)	మహబూబునగర్ జిల్లాలో మఖల్ భూపాయణ పేటరోడ్డుపై మైలు 4/4 వద్ద లింగంపల్లి వాగుపై కాజవే నిర్మాణము	పూర్తి కంట్రాక్టు	రూ 7880/-	రూ. 7880/-	12 నెలలు	రూ. 82-64	15-3-68	6-3-68 నుండి 13-3-68
2)	నిజామాబాదు జిలాలో జానకంపేట మోపలారోడ్డు (మైలు 0/0 నుండి 7/1)పై బ్లాక్ టాపింగ్ పని చేయడము	కె. 2	2875/-		12 నెలలు	11-22	15-3-68	7-3-68 నుండి 13-3-68
3)	నిజామాబాద్ జిల్లాలో డిచ్చిపల్లి పర్పోరోడ్డు(26/4 + 56.84/4-12A) పై బ్లాక్ టాపింగ్ పని చేయడము	కె-2	4375/-		12 నెలలు	18-26	15-3-68	" "
4)	నిజామాబాదు జిల్లాలో గోవింపూరు-కుర్నాపల్లి రోడ్డుపై బ్లాక్ టాపింగ్ పనిచేయడము	" "	3750/-		12 నెలలు	12-24	15-3-68	" "
5)	నిజామాబాదు జిల్లాలో ఆలిసాగర్ కల్యాణ్ పూరు రోడ్డుపై బ్లాక్ టాపింగ్ పనిచేయడము	" "	3750/-		12 నెలలు	12-24	15-3-68	" "
6	నిజామాబాదు జిల్లాలో దుర్కి దిర్కూర్ రోడ్డుపై మెటలింగు పని చేయడము.	పూర్తి కంట్రాక్టు	5000/-	5000/-	12 నెలలు	14-24	15-3-68	" "

అదేరోజు సాయంత్రము 3-00 గంటలకు టెండర్లు తెరవబడును. టెండర్ల అధికార ప్రతినిధులు హాజరగుటకు అర్హులు. స్పెసిఫికేషన్లతోసహా టెండరు పత్రములు దిగువ సంతకము చేసిన అధికారి కార్యాలయముకుండి అమ్మకపు పన్నుతో సహా రోజుకు చెల్లించి పైప్రాయబడిన తేదీలలో ఆఫీసు పనిచేయు ఏ రోజునైనా ఉదయం 10-30 గంటల నుండి సాయంత్రము 5-00 గంటలవరకు పొందవచ్చును.

ఎం. రంగస్వామి
సూపరింటెండింగ్ ఇంజనీరు పి డబ్ల్యు.డి.
మెదక్ సర్కిల్, హెడ్ క్వార్టర్స్ హైదరాబాదు.

గీత పారిశ్రామికుల ఆదాయాభివృద్ధికి కృషి

తాటి చక్కెర ఫ్యాక్టరీలు స్థాపన దోహదకారి కాగలదని శ్రీ లక్ష్మీనర్సయ్య ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు ఫిబ్రవరి 28

మద్యనిషేధం అమలులో నున్న ప్రాంతంలో తాటి బెల్లం చక్కెర కర్మాగారాల ఏర్పాటు వల్ల గీత పారిశ్రామికులకు ఉత్తమ ఆదాయ మార్గాలు చేకూర గలవని పరిశ్రమలశాఖ మంత్రి డాక్టర్ యం. యస్. లక్ష్మీనరసయ్య కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ అరుట్ల రామచంద్రారెడ్డికి లిఖిత పూర్వక సమాధానంలో పేర్కొన్నారు.

గుంటూరుజిల్లాలోని రేపల్లి లో ఒకటి కృష్ణాజిల్లాలోని మాజేరులో మరొకటి రెండు తాటిబెల్లం చక్కెర కర్మాగారాలు ఒక్కొక్కటి పెట్టు చక్కెర ఉత్పత్తి చేసేని ప్రభుత్వం మంజూరు చేసినదని మంత్రి తెలిపారు

ఈ కర్మాగారాలు రాష్ట్ర ఖాదీ గ్రామపరిశ్రమలలోను ఉద్యోగంలో నిమగ్నమైనవి కాయని మంత్రి తెలిపారు

సహకార వృత్తిపై ఆధారపడి ఉన్న గీత పారిశ్రామికుల సరైన సంఖ్య ఇప్పుడప్పుడే అంచనా వేయడం కష్టసాధ్యమైన పని అని కూడా మంత్రి తెలిపారు.

నీరానంఘాల సభ్యులకు మాత్రమే లైసెన్సులు

పక్షమైన నీరా తాటిబెల్లం సంఘాల సభ్యులకు మాత్రమే నీరాగీతకు లైసెన్సులు పొందడానికి అర్హులు కాగలరని పన్నెండు, 1,000 నీరా సంఘాలున్నాయని వీటి మొత్తం సభ్యత్వం 84,228 కాబట్టి 84,228 కుటుంబాలు ఈ వృత్తిపై ఆధారపడి ఉన్నాయనిభావించవలసి ఉంటుందని మంత్రి అన్నారు.

మద్యనిషేధం ప్రవేశ పెట్టడానికి ముందు గీత వృత్తిపై ఆధార పడిఉన్న వారి సంఖ్య ఎంత అని శ్రీ రామచంద్రారెడ్డి ప్రశ్నించగా 1955 సంవత్సరంలో ఆంధ్రప్రాంతంలో ఈ వృత్తిపై 94,777 కుటుంబాలు ఆధారపడి ఉంటాయని రెవెన్యూ బోర్డు జరిపిన శాంపిల్ సర్వేలో తేలినదని మంత్రి తెలియజేశారు.

నీరా సంఘాల ద్వారా గీత పారిశ్రామికులకు పని

మద్యనిషేధం ప్రవేశపెట్టిన తరువాత ఈ వృత్తి పనివారిలో నష్టపడిన నిరుద్యోగాన్ని తొలగించడానికి తాటి బెల్లం సంఘాలు పాల సరఫరా సంఘాలు లేబర్ కాంట్రాక్టు సంఘాలు మొదలైనవి ఏర్పాటు చేయడమైనదని గీత పారిశ్రామికులకు ఈ సహకార సంఘాల ద్వారా జీవనోపాధులు కల్పించడం జరిగినదని మంత్రి తెలిపారు

నీరా సంఘాల సభ్యులకు నీరానుపానీయంగా విక్రయించడానికి అనుమతివ్వడం జరిగినదని, తాటి బెల్లం సహకార సంఘాలసభ్యులకు మాత్రం కేవలం బెల్లం తయారు చేయడానికి మాత్రమే చెట్లుగీయడానికి అనుమతించడం జరిగినదని ఆయన వివరించారు

గీత పరిశ్రామికుల ఆదాయాలను మెరుగు పరచడానికి ఖాదీ గ్రామ పరిశ్రమల కమిషన్ సమకూర్చే నిధులతో పరిశ్రమను అన్ని విధాలా అభివృద్ధి పరచడానికి అనేక చర్యలు గైకొనడం జరుగుతున్నదని ఆయన అన్నారు

రాష్ట్రమంతటా ఈ పరిశ్రమ అభివృద్ధికోసం అమలు పరచే కార్యక్రమాలను సమన్వయ పరచడానికి కేంద్ర సహకార సంస్థ ఒకటి రిజిస్టరుచేయబడినదని, పశ్చిమ గోదావరిజిలా నిడుదవోలులో రాష్ట్ర తాటి బెల్లం సమాఖ్య శిక్షణ కేంద్రాన్ని నడుపుతున్నదని కూడా ఆయన తెలిపారు.

భద్రాచలం సమితి అధ్యక్షుడుగా కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నిక

కొత్తగూడెం ఫిబ్రవరి 28 (పి టి ఐ)

భద్రాచలం పంచాయితీ సమితి అధ్యక్షుడుగా దుమ్మగూడెం గ్రామ పంచాయతీ అధ్యక్షుడు శ్రీ పి రామమోహనరావు (కాంగ్రెస్) ఎన్నిక అయినారు కాంగ్రెస్ అభ్యర్థి కమ్యూనిస్టుఅభ్యర్థి శ్రీ ఆర్ సుబ్బారావు పైన నాలుగు ఓట్లు మెజారిటీ వచ్చినది

భద్రాచలం పంచాయతీ అధ్యక్షుడు శ్రీ వి. విశ్వనాథం సమితిఉపాధ్యక్షుడుగా ఎన్నికైనారు.

కౌనిల్‌కు కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నిక

హైదరాబాదు ఫిబ్రవరి 28 (ఎ ఎన్ ఎస్)

అసెంబ్లీ నియోజక వర్గం నుండి శ్రీ ఎస్ వి జగన్నాథరావు (కాం)పోటీ లేకుండా కౌన్సిల్‌కు ఎన్నికయారు.

మాజీమంత్రి పళ్ళంరాజు మృతివల్ల ఈ ఎన్నిక జరిగింది

ప్రొద్దుటూరులో శ్రీరాయల నాటకి కళా పరిషత్ తీర్మానాలు

ప్రొద్దుటూరు ఫిబ్రవరి 28

గత ఆదివారంపై పరిషత్ వారు ప్రొద్దుటూరు పురజన సంఘ భవనమందు సర్వసభ్య సమావేశమై ఈ క్రింది తీర్మానములను గావించిరి:

1962 సంవత్సరపు ఆదాయవ్యయ పత్రములను పరిశీలించి తీవ్రముగా ఆమోదించిరి.

ఈ సంవత్సరం నాటక, నాటికపోటీలను ఏప్రిల్ నెల 30 తేదీ నుండి మే నెల 5 వ తేదీవరకు జరుపుటకు నిర్ణయించబడినది.

ఆంధ్రదేశ్ సంగీత నాటక అకాడమీ వారు రు 750 లు గ్రాంటుగా సంవత్సరుటకు నిర్ణయించి నందుకు అకాడమీవారిని అభినందిస్తూ పరిషత్ నిర్వహణకు అవసరాలు తగినంత గ్రాంటు మంజూరు చేయవలసినదిగా అర్థిస్తూ తీర్మానించడమైనది.

ప్రస్తుత అత్యవసర పరిస్థితుల దృష్ట్యా దేశభక్తి జాతీయ సమైకతను నిరూపించే పరిపర్యవసలకు ఒక ప్రత్యేక మైన బహుమతిని నిర్ణయిస్తూ తీర్మానించడమైనది

నిర్వాహకుల సేకరణకు గాను శ్రీ కె. యస్ సుబ్బారావు పి. వి సుబ్బారాయుడు యస్. సుబ్బరామిరెడ్డి. వి. అదినారాయణ నిండుమూరుసుబ్బన అడ్డీలగా వ్యవహరించుట గాను - వి. సుబ్బరాయుడు సి. రంగప్పయస్ సుబ్బరామిరెడ్డి సభ్యానిచ్చడంలిచిన పనికి శ్రమలను అభ్యానించుటకు గాను,- శ్రీ వి. యస్ రాజు, కె యస్ సుబ్బారావు, బారాయణ సుబ్రమణ్యం పి. రంగప్ప, వి. సుబ్బారాయుడు.

ప్రదర్శనలను నిర్వహించుటకుగాను పి. రంగప్ప, వి సుబ్బారాయుడు వి నారాయణ రేడు బాలయ్య నిండుమూరు సుబ్బన్న, కె. పి. వి సుబ్బయ పరిషత్‌లో ప్రవేశార్హతపొందిన నాటక సమావేశములు నాటకమునకు రు 25 లు నాటకకు రు 15 లు డిపాజిటుగా వసూలు చేయవలసి నదిగా సదరు డిపాజిటు సు ప్రదర్శనానంతరము సమాజమునకు సదరు ఇచ్చుటకు తీర్మానించ బడింది.

నిజామాబాద్‌లో మంచినీటి సరఫరా పరిస్థితి

(ఆంధ్రభూమి విలేఖరి)

నిజామాబాద్, ఫిబ్రవరి 28

నిజామాబాదు పట్టణంలో ప్రస్తుతం అమలులోవున్న మున్సిపాలిటీ వాటర్ వర్క్సు ద్వారా సరఫరా అవుతున్న త్రాగేనీరు రోజులో కొన్నిగంటలకు మాత్రమే యివ్వబడుతున్నది నిజామాబాదు పట్టణము మంచి అభివృద్ధిలోకి రావడంవల్ల జనాభా కూడా రోజు రోజుకూ పెరుగుతుంది గత కొన్ని సంవత్సరములనుండి మున్సిపాల్టీవారు యిండ్లలో నల్లయిచేయుటకు కొత్త కనెక్షనులను యివ్వటము లేదు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నిజామాబాదు పట్టణములో త్రాగేనీటి సరఫరా స్కీమును విస్తరణ చేయుటకై 12 లక్షల రూపాయలు మంజూరు చేసింది యీపని ప్రారంభింపబడి మరుసు 8 సంవత్సరములు కావచ్చినా యీవ్యవధివరకు పూర్తి కాలేదు యీ మధ్య ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి యిచ్చటకు వచ్చిన సందర్భములో స్థానిక మునిసిపల్ అధికారులు పైవిషయాన్ని దృష్టికి తీసుకుపోగా ముఖ్యమంత్రి మాపరిస్థితి తెండింగ్ యిజనిర్ పబ్లిక్ హెల్తుమరప్పించి వీలైనంత త్వరలో పైవీటివరకు స్కీమును పూర్తి చేయవలెనని ఆజ్ఞాపించారు పై స్కీమును తీసుకున్న కంట్రాక్టరు పనిని ఆపకుండా చురుకుగా చేసినట్లయెడల జూలై నెలవరకు పూర్తిరంభమయ్యే అవకాశాలు కలవని స్థానిక మున్సిపల్ అధికారులు అంటున్నారు

ఎగువసీలేరు ప్రాజెక్టుకు ఉక్కుసరఫరా ఏర్పాటు

లోక సభలో మంత్రి శ్రీ అలగేశన్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28 (పి టి ఐ)

గోదావరి, కృష్ణానదులపై నిర్మించే ఎగువ సీలేరుప్రాజెక్టుకు ఉక్కు సరఫరా చేయడానికి ప్రభుత్వం చర్యలు గైకొన్నదని కేంద్రఇరిగేషన్ మంత్రి వి అలగేశన్ నేడు లోక్ సభలో యస్ పాల్ సింగ్ ప్రశ్నకు సమాధానమిచ్చారు.

ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లకు క్రియాత్మక శిక్షణ

ప్రాగాటూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ వెల్లడి

(ఆంధ్ర భూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఫిబ్రవరి 28

ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లకు క్రియాత్మకమైన శిక్షణ ఇవ్వాలని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలని ప్రాగా టూల్స్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఎ యమ్ కేల్కర్ గత రాత్రి ఇక్కడ అన్నారు

హైదరాబాద్ రోటరీ క్లబ్‌మద్దేశించి శ్రీ కేల్కర్ మాట్లాడుతూ పై విధంగ అన్నారు

అవసరమైతే విద్యార్జన శాలాన్ని స్వల్పంగా పెంచి, దీన్ని సాధించవచ్చని ఆయన అన్నారు.

ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఈ నెల 25వ తేదీనాడు వనితా మహావిద్యాలయంలో శ్రీమతి నగేశ్ స్నాతకోపన్యాసం చేసినప్పటి దృశ్యం

తక్కావీ పాత బాకీలపై అపరాధ రేటు వడ్డీ

ఎత్తివేసే ప్రసక్తిలేదని రెవెన్యూ మంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు ఫిబ్రవరి 28

తెలంగాణా ప్రాంతంలో మదరాసు తక్కావీ నిబంధనలు అమలు పరచడానికి ముందు ఇవ్వబడిన తక్కావీ ఋణాలూ వసూళ్లపై వెల్లింపు గడువుముగిసిన తేదీనుండి చెల్లించవడ్డీ కాక అదనపు రేటు వడ్డీ విధింపును ఎత్తి వేసి కొత్త సవరణల ప్రకారం పాతవడ్డీ విధించే ప్రతిపాదన ఏదీ రాష్ట్ర ప్రభుత్వం ముందులేదని రెవెన్యూ మంత్రి యన్. రామచంద్రారెడ్డి నేడు అసెంబ్లీలో శ్రీ కె రాజమల్లు ప్రశ్నకు సమాధానం చెబుతూ తెలిపారు.

పారిశ్రామిక రంగంలో ఇండియా పురోగమనం

బ్రిటిష్ సమాచార సంస్థ డైరెక్టరు ప్రశంస

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 28

రాజకీయ సౌర్వభౌమాధికారంగా లో బ్రిటిష్ ప్రభుత్వ విధానాలను తెలియపరచడమే ఇండియాలోని బ్రిటిష్ సమాచార సంస్థ ఆశయమని ఆ సంస్థ డైరెక్టర్ శ్రీ డొనాల్డ్ కేర్ నేడు ఇక్కడ అన్నారు.

ఆ సంస్థ పత్రికాధిపతి పత్రికారంగ దేశమ్తున్నదని పత్రికావిలేకరులతో ముచ్చటిస్తూ ఆయన అన్నారు

మానవ ఎదని స్వతంత్రమైన త్వరలో ఆయన లండన్ వెళ్ళనున్నారు

బ్రిటిష్ సమాచార కార్యక్రమాలకు ప్రత్యేకశాఖ ఉందనీ, ఏ ముద్రితశాఖ ప్రచారాన్ని ఆ ముద్రితశాఖే నిర్వహించు కొంటుందని ఒక ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు.

పారిశ్రామిక రంగంలో భారత దేశంసాధించిన "మహత్తర అభివృద్ధి" తమ ముగ్ధుడ నయ్యానని ఆయన అన్నారు

భారత బ్రిటిష్ సంబంధాలను ప్రస్తావిస్తూ ఇండియాకు సుమారు 400 కోటి రుణసహాయాన్ని తమ ప్రభుత్వం అందజేస్తున్నదని ఆయన అన్నారు. ఇదివరకటి కంటె ఇప్పుడే భారతదేశంలో బ్రిటిష్‌వారు ఎక్కువగా ఉన్నారని ఆయన అన్నారు.

గత ఎం దాడి జరిపిన సందర్భంలో బ్రిటిష్ ప్రభుత్వం ఎంతో సాయపడి చూపినదని ఆయన అన్నారు,

ఉస్మానియా యూనివర్సిటీలోని జర్నలిజమ్ డిపార్ట్‌మెంటుకు కొన్ని పుస్తకాలను ఆయన బహూకరించారు.

మద్రాస్‌లోని బ్రిటిష్ సమాచారాధికారి కూడ ఆయనతోటే ఉన్నారు వారు నేటిరాత్రి ఢిల్లీ వెళ్తారు.

విదేశ వార్తలకు భారత పత్రికలు ఇస్తున్న ప్రాముఖ్యానికి విదేశయాత్రికులు ఆశ్చర్య పోయారని ఆయన అన్నారు.

తెనాలిలో స్వర్ణకారులకు ప్రజలతోడ్పాటు

తెనాలి, ఫిబ్రవరి 28

బంగారం కంట్రోల్ ఉత్తరువు కారణంగా తెనాలిలో సుమారు 500 మంది స్వర్ణకారులు నిరుద్యోగులైనారు వారిలో 300 మంది కేవలం స్వర్ణకార వృత్తిపైనే ఆధారపడి ఉన్నటువంటి వారు.

స్థానిక రజతకారుల సంఘం వారు ప్రముఖ నగల వర్తకులనుండి రెండు వేల రూపాయల రొక్కం, 15 బస్తాల బియ్యం వసూలుచేశారు రైస్ మిల్లర్లు హోటళ్ల యజమానులు పూర్తిగా దెబ్బతిన్న కుటుంబాల వారికి పెద్ద వారికి 16 ఔన్సులు పిల్లలకు 8 ఔన్సుల చొప్పున బియ్యం పంచుతున్నారు

చెక్ అధ్యక్షునితో శ్రీ ఆర్. కె. నెహ్రూ చర్చలు

ప్రాగ్ ఫిబ్రవరి 28 (ఎ ఎఫ్ పి)

భారతదేశ వ్యవహారాల కాల మంత్రిత్వశాఖ ప్రధానకార్యదర్శి శ్రీ ఆర్ కె నెహ్రూ చెకోస్లవేకియా అధ్యక్షుడు శ్రీ ఆంటోనిన్ నొవోట్నీతో నేడు చర్చలు జరిపారు,

ప్రాగ్‌లోని భారత రాయబారి శ్రీ యం పి మాథూర్ కూడా ఈ సంప్రదింపులకు హాజరయ్యారు.

ఆక్స్‌ఫర్డ్ అట్లాస్‌పై నిషేధం

లోక్ సభలో శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి ప్రకటన

న్యూఢిల్లీ ఫిబ్రవరి 28 (పి టి ఐ)

భారత దేశంలో ఆక్స్‌ఫర్డ్ అట్లాస్‌ని నిషేధించినట్టు కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి నేడు లోక్ సభలో తెలిపారు

శ్రీ ఎ యం కారిఖ్ ప్రశ్నకు సమాధాన మిస్తూ భారత దేశ సరిహద్దులు కొన్ని పటాలలో సరిగా లేదని ఆయన అన్నారు,

భారత దేశానికి చెందినది కానట్టు కొన్ని ప్రాంతాలనుచూపించిన పటాలు గల "మెమోయర్స్ ఆఫ్ దలై లామా (దలై లామాజ్ఞాపకం అనే) పుస్తకంపై ఎట్టిచర్య గైకొనాలని ప్రభుత్వం సంతకాలు పెట్టించినదని శ్రీ కారిఖ్ ప్రశ్నించారు

కొంతకాలం క్రితం ప్రచురించిన ఈ పుస్తకం ఇంగ్లండులో ముద్రిత మైనది

తన కీ పుస్తకం చేరి రోజులే అయినదని. దానిలో ఈ విషయాన్ని పరిశీలించ గలమని శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి అన్నారు

వచ్చేయేటి నుండి 9 లక్షలమంది విద్యార్థులకు ఉచితమధ్యాహ్నభోజనం

సరఫరాకు కేంద్ర సంస్థ సంసిద్ధత

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 28

వచ్చే విద్యా సంవత్సరం రాష్ట్రంలో 952 వేలమంది బడిపిల్లలకు మధ్యాహ్న భోజనపథకాన్ని కల్పించేనిమిత్తం కేంద్ర సంస్థ అహార పదార్థాలను సరఫరా చేస్తుందని ఇండియాలోని ఆ సంస్థ డైరెక్టరు డాక్టర్ అలాన్ కైన్ నేడు ఇక్కడ తెలిపారు.

బడిపిల్లలకు మధ్యాహ్న భోజన పథకం కార్యక్రమాన్ని ప్రారంభించిన దక్షిణ భారతంలో తర్వాతటంచి గత రాత్రి ఆయన ఇక్కడకు వచ్చారు.

కేంద్ర సంస్థ సరఫరాచేసే పాటిలో 119 లక్షల పౌండుల పాలపొడి, 33 కోట్ల పౌండుల అహార ధాన్యాలను 7.5 లక్షల పౌండుల నూనె ఉంటాయని పత్రికా విలేకరుల గోష్ఠిలో వర్తమానిస్తూ ఆయన అన్నారు

రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదన ప్రకారం రాయలసీమలో పనూ రూ ష్ట్రమంతటికీ మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని పరిరంభచేయడం జరుగుతుంది నిర్ణీత ప్రాంతాలలో అదనంగా 152 వేలమంది పిల్లలకు ప్రతిరోజు ఒకగ్లాసు పాలు ఇస్తారు.

సుస్థిర పరిశ్రమ సహకారసంఘాలు వ యోజనా విద్య వృత్తివిద్యలలో శిక్షణ మొదలైన రంగాలలో స్వయం సహాయక ప్రాజెక్టుల అవసరమైన పరికరాలను సరఫరా చేసే విషయంపై ఆశాలలో కేంద్ర సంస్థ చర్చలు జరుపుతున్నట్టు ఆయన వెల్లడించారు.

సంచారాలక బాలి త్రవ్వకపరికరాలను, సాంకేతిక సహకారాన్ని సంఘాయతీ సమితుల ద్వారా రైతులకు అందజేసే విషయంపై రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపానని రాష్ట్రంలోని కేంద్ర సంస్థ పాలకాధికారి శ్రీ జె ఎఫ్. వెనిస్ అన్నారు.

ఇది పిల్లలపై కేంద్ర సంస్థ కార్యక్రమ ఫలితాలు సవిస్తరంగా ఉన్నాయనే విషయంపై సర్వేలోని కేంద్ర పుష్టికర ఆహార పరిశోధక లేబరేటరీ పరిశీలిస్తున్నాయని ఆయన అన్నారు

చెన్నంపల్లిలో దౌర్జన్య మూకపై పోలీస్ కాల్పులు

హైదరాబాదు ఫిబ్రవరి 28 (ఎ ఎన్ ఎస్)

కర్నూలు జిల్లాలోని చెన్నంపల్లిలో దౌర్జన్యచర్యలకు దిగిన ఒక గుంపుపై పోలీసులు గత సోమవారంనాడు ఆరు రౌండు కాల్పులు జరిపినట్టు నేడిక్కడ పోలీసు కేంద్రకార్యాలయానికి అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

బంగనపల్లి పోలీసు స్టేషనుకు చెందిన సంజన్న అనే హెడ్ కానిస్టేబుల్ బందోబస్తు డ్యూటీపై ఉన్నాడట రెండు వర్గాలకుచెందిన వారుతమతమ ఇళ్ళపైకి ఎక్కి కూర్చొని ఒకరిపై ఒకరు రాళ్ళు విసురుకొనడం ప్రారంభించారు హెడ్ కానిస్టేబుల్ ఆ"యుద్ధాన్ని" అవదానికి యత్నించారు కాని లాభం లేక పోయినది అప్పుడు ఆయన ఆ రౌండ్లుగాలి లోకి కాల్చాడు దానితో పోట్లాడుతున్న ఆ గుంపువారు చెదిరిపోయారు

ఒక పోలీసు అధికారి కాల్పులు జరపవలసిన పరిస్థితిఎందుకు ఏర్పడినదో పోలీసు శాఖ దర్యాప్తు చేస్తున్నది. వివరాలు ఇంకా తెలియవు.

అత్యధిక లాభాలపై పన్ను విధింపు

పార్లమెంటులో బిల్లు ప్రవేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28 (పి.టి.ఐ.)

ఆర్థికమంత్రి నేడు "అత్యధిక లాభాలపై పన్ను విధింపు బిల్"ను పార్లమెంటులో ప్రవేశ పెట్టారు. ఏడైనా ఒక కంపెనీ ఆదాయం పన్ను మినహాయించిన తరువాత చెల్లించ వలసిన సూపర్ టాక్సు పెట్టుబడి-రిజర్వు నిధులలో ఆయా శాతం కంటే మించినట్లయితే ఈ పన్ను విధింప బడుతుంది

పెట్టుబడిపై ఆరు శాతం నుండి 10 శాతం వరకు లాభాలపైన 50 శాతం పన్ను, పది శాతానికి మించిన లాభాలపైన 60 శాతం పన్ను విధిస్తారు.

ఈ చట్టం ద్వారా అధిక లాభార్జనను నిరుత్సాహ పరచే ధరలను అదుపులో పెట్టడం ఉద్దేశించి బడుతున్నదని ఆర్థిక మంత్రి తెలిపారు ఈ పన్ను ద్వారా 63-64 సంవత్సరానికి 26 కోట్లు ఆదాయం లభిస్తుంది

సోషలిస్టు పార్టీల విలీనీకరణకు రాష్ట్ర పి.ఎస్.పి. సమర్థన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ ఫిబ్రవరి 28

ఈ నెల 24, 25 తేదీలలో విజయవాడలో ఆంధ్రరాష్ట్ర ప్రజాసోషలిస్టు పార్టీ కార్యవర్గం పార్టీ అధ్యక్షులు శ్రీ కాళా జగన్నాథరావు అధ్యక్షతన సమావేశమై యీ క్రింది తీర్మానాలను ఆమోదించింది "నేటి అత్యవసర పరిస్థితుల దృష్ట్యా దేశంలో ప్రజాస్వామ్య లక్ష్యాలు గల ప్రతిపక్షాలన్నీ సమైక్యమై బలమైనఒకేసోషలిస్టు పార్టీని స్థాపించడం చాలా అవసరమని గుర్తిస్తూ ఇందుకుముఖ్యంగా సోషలిస్టు ప్రజాసోషలిస్టు పార్టీ లవిలీనం తప్పనిసరి అని అట్టిలక్ష్యతకొరకు సోషలిస్టు, ప్రజాసోషలిస్టుపార్టీల ప్రజాశక్తులను కొన్ని మార్పులతో పక్షం కావలెనని శ్రీ జాసోషలిస్టు పార్టీ కార్యవర్గం అఖిల భారత స్థాయిలో ఆమోదించిన తీర్మానంపట్ల యీ కార్యవర్గం హర్షామోదాలను తెలియ జేస్తున్నది.

ఎలాటి సహాయకమైన కారణాలు చూపకనే సోషలిస్టుపార్టీ జాతీయ పి. యస్. పి. జాతీయకార్యవర్గంచేసిన ప్రతిపాదనలు విరాకరించడం పట్ల ఈ కార్యవర్గం తన విచారాన్ని తెలియజేస్తున్నది - ప్రజాసోషలిస్టు పార్టీ నాయకుల చిత్తశుద్ధిని కొందరు సోషలిస్టు నాయకులు శంకించడం దురదృష్టకరమని. దేశ క్షేమాన్ని సోషలిజం భవిష్యత్తు దృష్టిలో వుంచుకొని సోషలిస్టు పార్టీ నాయకులు ముఖ్యంగా కార్యకర్తలు తమ నిర్ణయాలు పునరాలోచించుకొని పి యస్ పి తీర్మానము అంగీకరించి సమైక్య సోషలిస్టు ఉద్యమ నిర్మాణానికి త్వరిత పడవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాము.

కైదారురాష్ట్రముల వలన దేశంలో ఏర్పడిన అత్యవసర పరిస్థితుల దృష్ట్యా మాకే సంస్థానాధీశులకు ఇచ్చేభరణాలన్నీ నిలిపి వేయడం ద్వారానుపూర్తిగా విఫలమైపోయిదేశానికి భారంగా తెలిసిన మద్య నిషేధ చట్టాన్ని రద్దు చేయడం ద్వారాను అత్యవసర పరిస్థితులలో సంఘాయతీలు సంఘాయతీ సమితులు జిల్లాకులు, జిల్లాపరిషత్తులు రద్దుచేయడం ద్వారాను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలుఆదాయాన్ని పెంపొందించుకొని ఆదాయాన్ని దేశరక్షణ కొరకు వినియోగించ వలసినదిగా కేంద్ర రాష్ట్ర కుంటుంబాలకు విజ్ఞప్తి చేస్తూ పశ్చాత్తాపాన్ని మన్నించ వలసినదిగా కోరుతున్నాము తక్షణ దేశాలు చేసిన కొలంబో ప్రతిపాదనలు భారత దేశానికి ఆమోదయోగ్యమైనవి కావని యీ కార్యవర్గం అభిప్రాయ పడుతున్నది. కాబట్టి కైదారు కుటుంబాలకు భారత భూభాగం నుండి పూర్తిగా తరిమి కొట్టే వరకు పోరాటాన్ని సాగించ వలసినదిగా యీ కార్యవర్గం కోరుతున్నది. దేశంలో సమాజం కాకుండా నిలిచి పోయిన ఆదాయపు పన్ను మొత్తం రెండు వందల యాభయి కోట్ల రూపాయిలను మించి వున్నప్పటికిన్ని యీ ఆదాయాలను వసూలు చేయక ప్రభుత్వం జాగు చేయడం యీ కార్యవర్గానికి దిగ్భ్రాంతి కలిగించింది ఆలా వసూలు కాకుండా నిల్చిపోయిన మొత్తాలను వెంటనే వసూలు చేయుటకు వటిష్టమైన కఠిన చర్యలు తీసుకోవలసినదిగా యీ కార్యవర్గం కోరుతున్నది.

రక్షణనిధి వసూళ్లలో పేద, మధ్య తరగతి ప్రజల శక్తి స్తోమతలను పరిశీలించకుండా నిర్బంధంగా డబ్బు వసూలుచేసే పద్ధతిని యీ సభవారు నిరసిస్తూ ధనికుల వద్ద అధికంగా రక్షణ నిధిని వసూలు చేయుటకు తగిన చర్యలు తీసుకోవలసినదిగా కోరుచున్నారు.

బంగారం కంట్రోలు నిబంధనలు లోపభూయిష్టం గాను పామరవ్యవహారాల శ్రేయస్సుకు ప్రతికూలంగా వున్నదని యీ కార్యవర్గం అభిప్రాయ పడుచున్నది. ఈ క్రింది సూచనల ప్రకారం ఆ నిబంధనలను సవరించవలసినదిగా కేంద్ర ప్రభుత్వాన్ని యీకార్యవర్గం కోరుచున్నది.

పద్నాలుగు కేరట్ల నిబంధనలను రద్దు చేయాలనీ, ఆభరణాలరూపంలోను ఇతర రకాల వున్నబంగారం ప్రతికుటుంబమునకు లేదా వ్యక్తులు వుంచుకొనదగిన గరిష్ఠ పరిమితిని నిర్ణయించాలనీ, ఆ గరిష్ఠపరిమితికి లోబడివున్నబంగారాన్ని అకుటుంబంలేదావ్యక్తి అమ్ముకోవడానికి శాశ్వతపెట్టుకోవానికి లేదాఅవసరమైన మార్పులుచేసుకొనడానికి హక్కు ఉండుటకుఅనుమతించాలనీ అట్టిగరిష్ఠపరిమితి అమ మించిన ముద్దబంగారము లేదా బంగారపుఆభరణాలమీద ప్రభుత్వానికి అందజెయ్యాలని శాసనం చేయాలనీ బంగారంకంట్రోలునిబంధనలవలన వృత్తులు కోల్పోయిన స్వర్ణకారులకు ప్రత్యామ్నాయ వృత్తిని ప్రభుత్వం ఏర్పరచాలనీ అలా ఏర్పాటు చేసేంతవరకు స్వర్ణకారుల కుటుంబాలకు తగు విధంగా ఆర్థిక సహాయం ప్రభుత్వం అందజెయ్యాలనీ ఈ సమావేశం సూచించింది.

బహిరంగ సభ

విజయవాడ పట్టణ ప్రజాసోషలిస్టు పార్టీ ఆధ్వర్యాన పామర్రుసంగంచౌకులో 24వ తేదీన రాత్రి బహిరంగ సభ జరిగింది. సభకు రాష్ట్రపార్టీ అధ్యక్షులు, శ్రీ కాళా జగన్నాథరావు అధ్యక్షత వహించారు రాష్ట్రపార్టీ కార్యదర్శి శ్రీ యం. రామచంద్రారావుకె. వెంకటేశం. కార్యవర్గ సభ్యులు టి. రామమూర్తి రివువన్యసించారు. పూర్తిగా విఫలమైపోయిన మద్యనిషేధాన్ని రద్దు చేయడం ద్వారాను సంస్థానాధీశ్వరులకు ఇచ్చే అక్షరజాలను నిలిపివేయుటద్వారాను ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుకోవలసినదని ఉపన్యసించారు:

గూడెం తాలూకాలో రాజకీయ బాధితులకు భూముల పంపిణీ

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 27

గత వసంవరులో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు తాడేపల్లిగూడెం తాలూకాలో పోరంబోకు భూముల ఆక్రమణకు కారణం అయ్యాయండు నేమో అనినంతే అంశాలు తెలుస్తున్నాయి.

పై ఉత్తర్వులవల్ల భూమిలేని నిరుపేదలు రాజకీయ బాధితులనుండి భూమికై ఇక దరఖాస్తులు స్వీకరించరని. పోరంబోకు భూములపై ఆక్రమణ చేయరాదనీ, పోరంబోకుభూములు మిలిటరీమండి తిరిగి రాకున్న వారికీయ నిశ్చయించి రిజర్వు చేసినట్లుంది. అయితే కొంతకాలం నుండి దర్యాప్తులోగల రాజకీయబాధితుల దరఖాస్తులకు మాత్రం ఈ ఉత్తర్వు క్రింద రావు.

తాడేపల్లి గూడెం తాలూకాలో రాజకీయ బాధితుల దరఖాస్తులు కొన్ని సంవత్సరముల నుండి దర్యాప్తులో నున్నవి. పి డబ్ల్యు డి. శాఖవారి సలహాకు నిరీక్షిస్తూ బడినవి. మూడు నాలుగు మాత్రమే కలవు

తాలూకా పైనికులకు గదా అనే భావంతో గ్రామమున సభ్యులు బంధువులు గ్రామ పంచాయతీ అధ్యక్షులు తాము పోరంబోకు భూముల నాక్రమించుటయేగాక ఇతరులుకూడ ప్రోత్సహిస్తున్నట్టు తెలుస్తూంది పెగా దర్యాప్తులో మన్న రాజకీయ బాధితులకు భూముల నివ్వవద్దనే ప్రయత్నాలు అటు రాజకీయ బాధితులకు, ఇటు అధికారులకు ఇబ్బందులు తెచ్చేయత్నాలూ భూమిపొందిన రాజకీయ బాధితులు సాగుచేయుటకు అడ్డంకులు వారిని ఆ భూములు తమకు చౌకగా అమ్మివేయమని వత్తిడిగాక పట్టా జారీ అయిన భూముల్లో దొంగతనాలు గట్లు తీసివేయుట మొదలగు పనులు జరుగుతున్నట్టు ప్రక్క భూస్వాములు ఆశ్రమదారులు గ్రామపంచాయతీ అధ్యక్షులు వారి బంధువులు అని తెలుస్తున్నది ఈ సందర్భాలు పోలీసు రెవెన్యూ అధికారులకు తేరిన ఫిర్యాదుల్లో కూడా ఉన్నాయి.

కమ్యూనిస్టుదేశాలు విభేదాలు అధిగమించగలవని క్రుశ్చేవ్ ప్రగాఢ విశ్వాసం

మాస్కో, ఫిబ్రవరి 28

కమ్యూనిస్ట్ దేశాలు తమ సైద్ధాంతిక విభేదాలను అధిగ మించగలవనే ప్రగాఢ విశ్వాసాన్ని సోవియెట్ ప్రధాని క్రుశ్చేవ్ వ్యక్తం చేసారు

చైనాతోసహా కమ్యూనిస్ట్ దేశం పై అమెరికా దాడి జరిపితేసోవియెట్ యూనియన్ సహాయం చేయగలదని ఆయన అన్నారు

సోవియెట్ ప్రధాని కెన్నెడీతో జరిగిన ఒక ఎన్నికల సభలో మాట్లాడుతూ క్యూబాపై అమెరికా దాడి జరిపితే రష్యా క్యూబాను రక్షించడానికి చర్య గైకొనగలదని రక్ష

నిర్బంధ పొదుపు పథకం ద్వారా 65 కోట్ల సేకరణ

(1వ పేజీ తరువాయి)

తీయదని శ్రీ మొరార్జీ అభిప్రాయ పడ్డారు.

వరోక్షపు పన్నులు

ఇనిక తైలాలూ' యంత్రాలూ ఇనుము ఉక్కు ఉత్పత్తులు ముడిపత్తి, రబ్బరు, కాటిమానె సినిమా ఫిల్ములు పొగాకు, రంగు పదార్థాలు పొత్రి సామానులూ, విద్యుత్పరికరాలూ, తదితర పరికరాలూ మోటారుబళ్ళ విడి పరికరాలూ వీటి దిగుమతి సుంకాల పెరుగుదల.

కాలా పెట్రోలియం ఉత్పత్తులపై ఎక్సైజు సుంకాన్ని గణనీయంగా పెంచుతారు. దిగుమతి సుంకాలుకూడా ఆ విధంగానే పెరుగుతాయి

ఈ పన్నుల ప్రతిపాదనలవల్ల యితర మార్పులవల్ల అదనపు ఆదాయం రు. 6కోటి.98 కోట్లు లభించగలవు.

అన్ని దిగుమతి సుంకాలపైన 10 శాతం సర్‌ఛార్జి విధించ బడుతుంది దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహించే నిమిత్తం దిగుమతులపై విధించే అదనపు సుంకాలను దృష్టిలో పెట్టుకుని ఈ సర్‌ఛార్జి నిర్ణయిస్తారు.

ఎక్సైజు పన్నులు ఎక్కువగా మూలాన్ని బట్టి విధించబడినవియనుచున దిగుమతులపై అదనంగా విధించే పన్నులు యిక్కడికి చేరే ఖర్చు, ప్రాతిపదిక దిగుమతి సుంకాలు కలిపి విధించబడతాయిగాని సరుకు వేపు ఖరీదుబట్టి వుండదు

అందువల్ల అదనంగా రు. 2879 కోట్లు అదనంగా ఆదాయం రాగలదు చేయాలుపై ఎగుమతి సుంకంరద్దుచేస్తారు ఎక్సైజు పన్నుపై ముడరా మాత్రం యిన్నాయి దిగుమతులను తగ్గించి ఎగుమతులను ప్రోత్సహించడానికి ఈ చర్య అంటే కష్టము సుంకాల వల్ల వచ్చే ఆదాయం రు. 58 కోట్లు తగుతుంది

కష్టమ్సు సుంకాల విషయంలో చేసిన అన్ని మార్పుల ఫలితంగా ఆదాయం రు. 67 39 కోట్లు పెరుగుతుంది.

ఎక్సైజు పనులు

మోటారు స్పిరుటుపై ఎక్సైజు పన్ను లీటరుకు రు. 3-75.10 నుంచి రు 410 కు పెంచబడుతుంది. శుద్ధి చేసిన డీసెల్ నూనెపై ఎక్సైజుపన్ను రు 805.25 నుంచి రు. 990 కు పెంచబడింది మేలురకం కిరోసిన్‌పై రు. 79 88 నుంచి రు. 210 వరకూ సాధారణం కిర్వాయిలపై 64.20 నుంచి రు 180 వరకు పెంచారు.

వేపాకైతంగు అయిలీ కిలోమీటరుపై పన్ను రు. 28-95 నుంచి రు 870 లకు పెంచబడింది డీసెల్ నూనెపై టన్నుకు రు 117.70 నుంచి రు 195 కు పెరిగింది, ఇందువల్ల లభించే అదనపు ఆదాయం రు 48 4 కోట్లు

కిరసనాయిలుపై సుంకం పెరుగుదల వల్ల, సమాజంలో పేదవర్గాలకు దెబ్బతగులుతుంది కాబట్టి, వారికి కొంత సహాయకరంగా వుండేందుకు గాను సాధారణ భార్య కైలాలలో సహా, స్టాసెంగు చేయనికాక తైలాలపై ఎక్సైజు సుంకాన్ని రద్దు చేయాలని తలపెట్టబడింది ఇందువల్ల సాలుకు రు 10 25 కోట్లునష్టమవుతుంది

అయితే, కాకోత్పత్తులూ పెయింటుబూ, వార్నిషులూ పఫ్పులూ-వీటి పై సుంకం రేట్లను పెంచుతారు

సిగరెట్లపై రకాలను బట్టి పన్ను పెంచుతారు చవుక రకాలపై వెయ్యికి 70 నయాపైసల నుంచి ఖరీదైన రకాలపై వెయ్యికి రూ 8.10 వరకూ యీ పన్నువుంటుంది.

పదును చేయని సిగరెట్లూ బీడీలూ మొదలైన వాటి ఉత్పత్తికి విధిస్తోగిందని తయారీ కాని పొగాకుపై సుంకం రేటును కిలోగ్రాముకూ 40 నయాపైసల చొప్పున పెంచుతారు

రాగిపై మెటిక్ టన్నుకు 200రూ చొప్పున సుంకాన్ని పెంచుతారు సలుకు 1500 మెట్రిక్ టన్నులకు పైబడి ఉత్పత్తిని పాగించే సంస్థలలో తయారైన అట్టలపై సుంకాన్ని పెంచారు

ఉక్కు ముద్దలపై వేసే సుంకానికి తోడు, ఉక్కు కడ్డీ వలలూ మొదలైన వాటి పై మెట్రిక్ టన్నుకు రూ 30 లు సుంకం విధిస్తారు.

అదే విధంగా రేకులు, ప్లేటు షీట్లు మొదలైన వాటిపై పన్ను టన్నుకు రూ 30 తగ్గించ బడుతుంది

దీని మూలకంగా రూ 6.28 కోట్లు అదనంగా ఎక్సైజ్ డ్యూటీ లభిస్తుంది ఈ మొత్తంలో రూ 4 60 కోట్లు రాష్ట్రాలకు వాటా వాటాల క్రింద యివ్వబడుతుంది.

ఈ సంవత్సరం గ్రాత్తగా ఎక్సైజు డ్యూటీ లేవీ విధించ బడవు అయితే దేశ రక్షణ బాధ్యతమ నిర్వహించవలసి వుండడంతో కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేకంగా ఆదాయాన్ని సమకూర్చడానికిగాను చాలా వస్తువులపై కేంద్ర ఎక్సైజ్ డ్యూటీమీద ఎన్నిక చేయబడిన పన్నులు విధించాలని నిర్ణయించబడింది అయితే యిని కృత్రిమ రంగులు ప్రాతకాగితం, జనపనారవస్త్రములు గ్లాసు ప్లేటు,పలకగాజు కాకుండా, పింగాణీసామాను మొదలైనవి తగరపు రేకులు, ఇంటర్నల్ కంబస్టన్ ఇంజను ఎలక్ట్రిక్ స్టోరేజి బ్యాటరీలు ఎలక్ట్రిక్ బల్బులు మోటారు స్పిరిట్ డీజిల్ ఆయిల్స్‌పై పదిశాతం సర్‌ఛార్జి.

తయారీ తయారీగా నీ పొగాకు సిగరెట్లు కాకోత్పత్తులు. పెయింట్లు, వార్నిష్‌లు, సబ్బు అలంకార సామగ్రి ప్లాస్టిక్సు, సెలీఫేన్ పైర్లు, రబ్బరువస్తువులు కాగితం, అచ్చుకు ఉపయోగించేకాగితం, జాతకు ఉపయోగించే కాగితం గాకుండా 85 కౌంటు కన్న తక్కువదైనమూలు ఉన్ని వస్త్రాలు, అర్రుసిల్కు వస్త్రాలు సిమెంట్ పలకగాను, పేటు ఎలెక్ట్రిక్ మోటారు డైనమోలు ఎలెక్ట్రిక్ బ్యాటరీలు ఎలెక్ట్రిక్ ఫాను మోటారు కార్లు కాకుండా మోటారు వాహనాలు ఫిల్ము అల్యూమినియం మీద 20 శాతం సర్‌ఛార్జి.

రేయాన్, ఉన్ని,పత్తి కౌంట్ల అంతకు మించి పన్నమూలు, పీల్కు వస్త్రాలు రెఫ్రిజరేటర్లు, ఎయిర్ కండిషనింగ్ యంత్రాలు భాగాలు, వైర్ లెస్ రిసీవింగ్ సెట్లు రేడియోగ్రామ్సు మోటారు కార్ల పై 33 1/3 శాతం సర్‌ఛార్జి.

పంచదార, నూలు వస్త్రాలు, పాదరక్షలు, నిప్పుపెట్టెలు, సైకిలు భాగాలు పేటెంట్ మందులు మొదలైనట్టి సామాన్యంగా వాడుకలో వున్న వాటిపై ఎక్సైజ్ డ్యూటీలో మార్పేమీ వుండదు.

సోడా ఆష్, కాస్టిక్ సోడా ఆమాలు వాయువులు, స్టీవుడీ అన్ పెస్టాన్ సిమెంటు ఉత్పత్తులు దుక్కు ఇనుము ఉక్కు కడ్డీలు ఇనుము, ఉక్కు ఉత్పత్తులు తుతునాగం, ఫర్నేస్ చమురు, ఆపాల్టు బిట్టుమన్ ఇతర విధంగా నిర్దేశించబడని పెట్రోలియం ఉత్పత్తులు ఎలక్ట్రిక్ తీగలు, కేబుళ్లు వంటి ప్రాతిపదికి, మద్యంతర, ఇతర ఉత్పత్తులలో చాలా వాటిపై సర్‌ఛార్జి ఉండదు.

ఈ సర్‌ఛార్జిల మూలంగా రూ 55 93 కోట్లు ఆదాయంకాగలదు.

కేట్లుమూర్పు, సర్‌ఛార్జిల విధింపుల ఫలితంగా కేంద్ర ఎక్సైజ్ పన్ను ల మూలంగా అదనపు నికరాదాయం రూ. 106.61 కోట్లు ఉంటుంది

'ఆకారణమైన ధరల పెరుగుదల మూలంగా లాభాలు సంపాదించకుండా నివారించేందుకు గాను భారత రక్షణ నిబంధనావళికింద అనువైన ఉత్తరువులు జారీ అవుతున్నాయి అంతేకాకుండా లాభాలు సంపాదనను అదుపులో పెట్టడానికి, వనరులను, గిరాకిని క్రమ బద్ధం, చేయడానికి వల్ల వ్యవస్థలో నిబంధనలు అమలు పరిచేందుకు అధికారం వుండడం కూడా అవసరం, ఆర్థిక బిల్లులో ఈ సంవత్సరంలో కష్టమ్స్, లేదా ఎక్సైజు సుంకాలు పెంచడానికి లేదా నిర్దేశించబడిన పరిమితులకు లోబడి ఒక కష్టమ్సు సుంకం విధించడానికి అధికారం సంపాదించేందుకు ప్రతిపాదించబడింది

ప్రత్యక్ష పన్నులు

కేంద్ర ప్రభుత్వ ప్రయోజనం నిమిత్తం వ్యక్తులు అవిభక్త హిందూ కుటుంబాలు రిజిస్టరు కాని సంస్థలు సంఘాలు పన్ను చెల్లింపుగా మిగిలిన వాటి ఆదాయంపై అదనంగా సర్‌ఛార్జి విధించడానికి ప్రతిపాదించ బడింది ఈసర్‌ఛార్జి క్రమంగా 4 శాతం నుంచి 10 శాతానికి పెరుగుతుంది

ఈ అదనపు పన్ను ఒక విర్భంధ డిపాజిట్టు పద్ధతి ద్వారా చెల్లింప వచ్చును ఈ డిపాజిట్ల వసూలు దేశాభివృద్ధికు సంబంధించిన వివరాలు రాష్ట్రాల పరామర్శతో రూపొందించ బడుతున్నాయి ఈ పథకం మూలంగా వచ్చే ఆదాయంలో రాష్ట్రాలకు వాటా ఉంటుంది ఈ పథకం క్రింద వసూలు కాగల మొత్తం రూ 65.70 కోట్ల మధ్య ఉండగలదని అంచనా బడుతోంది

రిజిస్టర్డు సంస్థలు యూనియన్ కు చెల్లించే ఆదాయపు పన్నుపై 20శాతం సర్‌ఛార్జి విధించబడుతుంది ఈ చర్యల వల్ల అదనంగా రూ 45 కోట్లు ఆదాయం రాగలదు

ఆదాయపు పన్ను మీద ప్రస్తుతం గల సర్‌ఛార్జీలు, ప్రత్యేక సర్‌ఛార్జీ విషయంలో కొన్ని హిందూ సమిష్టి కుటుంబాల విషయంలో పన్ను మినహాయింపు గరిష్ఠ పరిమితి రూ 25 000, వ్యక్తులూ, రిజిస్టరు కాని సంస్థలకూ రూ. 7500 పరిమితి రద్దు చేయబడతాయి. ఇందువల్ల ఆదాయంలో పెద్ద మార్పు వుండదు

పన్ను వసూలు పత్వరం జరగడానికి ఆదాయం పన్ను చట్టంలో కొత్త నిబంధన చేర్చబడింది ఆదాయపుపన్ను విషయంలో మదింపు చేయబడిన పన్ను చెలించేవారు లేక వారు ఆదాయపు పన్ను శాఖకు పంపిన రిటర్నులు ఆధారంగా మదింపు చేసిన పన్ను చెల్లించే వారు ఆవిధంగా చెల్లించిన పన్ను మొత్తంలో ఒక శాతం తగ్గించ బడుతుంది. పన్ను మదింపు సంవత్సరంలో 41 డిసెంబరులోపుగా తమ రిటర్నులు ఆధారంగా పన్ను చెల్లించని వారు బకాయిపున్న పన్ను మొత్తంపై సాలుకు 4 శాతం వడ్డీ చెల్లించారు.

కంపెనీల విషయంలో, ప్రతిఫలం, తదితర ముందు అవసరాల రీత్యా ఖర్చు తగ్గింపు సాలుకు రూ 60 వేలకు ఒక విడి వ్యక్తికి పరిమితం చేయబడుతుంది ఈ చర్యలవల్ల రూ 12 కోట్లు ఆదాయం లభించ గలదు

రిటర్నులను సంపటం ఆలస్యమైనందుకూ పన్నులలో పన్ను చెల్లించనందుకూ వడ్డీని వసూలు చేయటానికి సంబంధించి సంతపరకు ఆదాయపు పన్ను చట్టం సవరించ బడుతుంది. అయితే అఫీలు రివిజన్ ఉత్తరవు క్రింద పన్ను తగ్గించబడినప్పుడు వడ్డీని తగ్గించటానికి గూడా ఆ సవరణలో యేర్పాటు చేయబడుతుంది. రిటర్నులను పూర్తి చేయటం ఆలస్యమైనందుకు వడ్డీని వసూలు చేయటం విషయంలో, పన్ను చెల్లించే బాధ్యత మూలకంగా రిటర్నులు ఆలస్యమైతే వడ్డీని తగ్గించటానికి లేదా పన్ని పదిలేయటానికి ఆదాయపు పన్ను అధికారులకు అధికారం యిస్తూ ఒక నిబంధన యేర్పాటు చేయబడుతుంది

కొన్ని కొన్ని కష్టాలను తొలగిస్తూనూ, బాకీల వసూళ్లను త్వరితం చేస్తూనూ చట్టం సవరించబడుతుంది.

సంపద పన్ను చట్టంప్రకారం పన్ను చెల్లించే వారి నికర సంపదను లెక్కించడంలో ఆభరణాల విషయంలో మొదటి రూ 25000లకు ప్రస్తుతమున్న పన్ను మినహాయింపు రద్దుచేయ బడుతుంది. ఈ చర్యవలన దాదాపు రూ40 లక్షలు అదనపు ఆదాయం. వుంటుందని అంచనా

కొత్తగా ప్రవేశపెట్టబడిన 10 సంవత్సరాల సర్టిఫికెట్లు 12 సంవత్సరముల జాతీయ రక్షణ సర్టిఫికెట్లు, సంపద పన్నుచట్టం క్రింద విధాయించ బడిన ఆస్తుల వర్గంలో చేర్చబడుతాయి

ఎగుమతి దారులకు క్రిందటి సంవత్సరం అదాయపు పన్ను చట్టం క్రింద సమకూర్చబడిన సౌకర్యాలు ఈ సంవత్సరం గూడా వుంటాయి. దీనికితోడు ఉత్పత్తి దారులకు ఎక్కువగా ప్రోత్సాహాన్ని సమకూర్చాలని గూడా తలంచబడింది. 1961 సంవత్సరపు పరిశ్రమల (అభివృద్ధి క్రమబద్ధన) చట్టంలోని మొదటి షెడ్యూలులో పేర్కొనబడ్డ పరిశ్రమలతో (పవిత్యేకంగా పేర్కొనబడుపట్టి లేదా ప్రకటించబడుపట్టిగాకుండా) సంబంధమున్న ఉత్పత్తి దారులకూ, తామేస్వయంగా తమ వస్తువులను ఎగుమతి చేసి జాతికి లేదా దారు వస్తువులను ఉత్పత్తి చేసి తొలి కొనుగోలుదారులకే అని ఎగుమతి చేయబడినవుడూ యిదివర్తిస్తుంది.

అటువంటి ఉత్పత్తిదారులకు ప్రస్తుతం యిస్తున్న పన్ను ముదరాయే శాతంకాకుండా అటువంటి ఎగుమతుల మొత్తం విలువలో రెండు శాతంతో సమానమైన మొత్తంపై ఆదాయం పన్ను, సూపర్ టాక్సు ముదరా అదనంగా ఇవ్వబడుతుంది అయితే ఇది దారు తమ మొత్తం ఆదాయంపై ఇతర విధంగా చెల్లించతగు పన్ను పరిమితికి లోబడి ఉంటుంది.

ప్రచారం, సర్వే, పరిశోధన, ఎగుమతుల అభివృద్ధిలో సహా క్రొత్త మార్కెట్టును అభివృద్ధి చేసేందుకు గాను బడ్జెటులో రూ 8 కోటు కేటాయించ బడింది. పన్ను రేటుకు కంపెనీల రంగంలో లాభాల శాతానికి మధ్య సంబంధం లేనిలో పన్ని వసూలుచేయుటకు గాను లాభాలపై సూపర్ టాక్సు విధించ వలసివుంది. ఈ పన్ను ఒక కంపెనీ చెల్లించ వలసిన ఆదాయపు పన్ను, సూపర్ పన్నుల మొత్తం మినహాయించగా ఆకంపెనీ ఆదాయం దాని పెటుబడి, నిలువల మొత్తంలో 6 శాతానికి మించినప్పుడు విధించబడుతుంది అయితే ఆదాయపు పన్ను విధించే నిమిత్తం మొత్తం ఆదాయం మందింపుచేసే సందర్భంలో మినహాయించేందుకు అనుమతి పబడే నిలువల మొత్తాలు ఇందులో చేరవు.

ఈ పన్నురేటు ఆ ఆదాయం 6 శాతానికి మించి ఉండి పెట్టుబడికి 10 శాతం మించి ఉండక పోతే 50 శాతం ఉంటుంది ఆదాయాలు పదిశాతానికి మించి ఉంటే ఈ పన్ను 60 శాతం ఉంటుంది వరకులు అత్యధిక లాభాలు గడించకుండా చేయడానికి ధరలు తగ్గి ఉండడానికి ఈ పన్ను ఉద్దేశించ బడింది.

లాభాలపై సూపర్ పన్నుమూలంగా దాదాపు రు 25 కోట్ల వరకుఆదాయం రాగలదని అంచనబడుతోంది

అదనపుపన్ను విధింపు స్వచ్ఛంద పొదుపు ఉద్యమాలకృషికి మరింతబలక చేకూర్చుటానికిగాను ఒక సమన్వితనిర్బంధ పొదుపుపథకం ప్రవేశ పెట్టవలసిఉంది పాగ్గ మెంటులో ప్రవేశపెట్టబడుతున్న ఒక బిల్లుక్రింద వివిధ వర్గాలకు చెందిన ప్రజలు కొన్ని నిబంధనలకు లోబడి సముచిత మొత్తాలలో ప్రకారం నిర్బంధంగా పొదుపుచేయడానికి నిబంధన చేయబడుతుంది.

ఈ పథకంక్రింద డిపాజిట్లు 5 సంవత్సరాల దాకా తిరిగి తీసుకోడానికి వీలులేదు ఈ డిపాజిట్లు మొత్తాలపై సాలుకు 4 శాతం వడ్డీ వస్తుంది

తప్పనిసరి పొదుపు మొత్తాలతోసహా అన్ని రకాల పరోక్షపన్నుల రీత్యా అదనంగా వచ్చే ఆదాయం రు. 110.4 కోట్లు. అందులో తప్పనిసరి పొదుపు పథకంక్రింద రు. 40 కోటు, ఆదాయపు పన్నుపై కేంద్రం విధించే సర్‌ఛార్జీ రీత్యా రు 33 కోట్లు సూపర్ లాభాల పన్ను రీత్యా రూ. 25 కోటు, మినహాయింపుల తొలగింపు లేక తగ్గింపుల రీత్యా రు. 12 4 కోట్లు లభించగలవు

తపాల రేట్లు

విడి పోస్టుకార్డు ఖరీదు 5 నయాపైసల నుంచి 6 నయాపైసలకు, అంట పోస్టు కార్డు 10 నయాపైసల నుంచి 12 నయాపైసలకూ పెరుగుతాయి స్థానిక (లోకల్) పోస్టు కార్డులు రద్దు చేయబడతాయి.

పుస్తకాలు, సమూహాల బంగీలు, పార్సెళ్లు, సర్టిఫికెట్లు ఆఫ్ పోస్టింగు ఇన్సూరెన్సు వ్యాపార జాబులు పర్మిట్లు, పోస్టుజాబ్సులు అద్దె రేట్లు పెరిగాయి ఖరీదు అదనంగా పడే అదాయం రు 8 16 కోటు వుండగలదు

దేశంలో టెలిగ్రాము రేట్లు, అభినందన టెలిగ్రాములు, ఎక్సుప్రెస్ టెలిగ్రాము చార్జీలు పెంచబడుతాయి స్థానికంగా యిచ్చే టెలిగ్రాములు రద్దు చేయబడుతాయి పండి పతంతీ చిరునామాల రిజిస్ట్రేషనుకు 12 నెలలకు రు 50 రూపాయల ఫీజు అన్ని రేట్లుకనే విధంగా విధించబడుతుంది ఆదాయాల వల్ల రు 91 లక్షలు లభించగలవు

అర్లెంటు ట్రంకు కాలు లిపోస్టు జాబ్సుకు చవుక రేటు రద్దు శాతం తగ్గించ బడుతుంది తక్కువ రేటు కాలంలో ప్రాధాన్య క్రమం పాటించే కాలాన్నుకు చవుక రేటు రద్దుచేయ బడుతుంది. ఇందువల్ల రు. 4 6 కోటు లభించగలదు

అత్యయిక ప్రమాద రక్షణ భీమా

1963 ఏప్రిల్ 1వ తేదీతో ప్రారంభమయ్యే మూడువేలల కాలానికి ఫ్యాక్టరీలు ఇతర కార్మాగారాల విషయంలో ప్రీమియం 25 నయాపైసల నుంచి 15 నయాపైసలకు పరుకులకు ప్రీమియం 15 నయాపైసలనుంచి 10 నయాపైసలకు తగ్గించబడుతుంది.



"ఆంధ్రభూమి" దక్కన్ క్రానికల్" జాతీయరక్షణనిధికి వసూలైన మొత్తంలో తుదికిస్తా తాలూకు చెక్కును సంస్థ యజమానులలో ఒకరైన శ్రీ కె ఆర్. సత్యభిరామ్ ఫిబ్రవరి 27వ తేదీనాడు గ్రీన్ లాండ్స్‌లో ముఖ్యమంత్రికి సమర్పించినప్పటి తీసిన ఫోటో.

శిస్తు రెమిషన్ నిబంధనలు క్రమబద్ధం చేసే యత్నం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 28

అతివృష్టి లేదా అనావృష్టివల్ల పంటలు దెబ్బతిన్న సందర్భాలలో భూమిశిస్తు కమిషన్ సుంకాలు చేయడానికి ఉద్దేశించబడిన నిబంధనలను పద్ధతులను సవరించే విషయం రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని రెవిన్యూ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డినేడు అసెంబ్లీలో ప్రకటించారు

శ్రీ వి. విశ్వేశ్వరరావు (కమ్యూనిస్టు) ప్రశ్నకుసమాధానమిస్తు ప్రస్తుతం రాష్ట్రంలో రెండు రకాల నిబంధనలు అమలులో ఉన్నాయనీ ఒకటి తెలంగాణా, మరొకటి ఆంధ్ర ప్రాంతానికి వర్తిస్తాయని అన్నారు అందువల్ల రాష్ట్ర మంతటికి వర్తించే విధంగా ఈ రెండురకాల నిబంధనలను ఏకీకరణ చేయడానికి ప్రతిపాదించ బడినది

గత సెప్టెంబరులో కృష్ణా జిల్లాలో అతివృష్టి కలిగినప్పుడు 29 500 ఎకరాలకు పైగా గల పంట నష్టమైనదని శ్రీ రామచంద్రారెడ్డి తెలిపారు. అంతేకాకుండా, 270 గృహాలకు నష్టం వాటిల్లింది

సానిక రెవిన్యూ అధికారులు పూర్తిగా "అజ్ఞాయిషీ" చేసిన అనంతరమే ఎంతనష్టం వాటిల్లినదో తెలుస్తుందన్నారు

ప్రస్తుతంఅమలులోఉన్న నిబంధనలో అవకాశమున్నంతగా దెబ్బతిన్న కుటుంబాలకు పొదారణ సహాయం జిల్లా కలెక్టరు కలుగజేశారని మంత్రి అన్నారు

కలెక్టర్ నుండి వివరజాత్మకమైన నివేదిక అందిన తర్వాతనే, శిస్తు రెమిషన్ ప్రశ్న పరిశీలింప బడుతుందని మంత్రి తెలిపారు.

శ్రీ కె వి. వాకాయణరెడ్డి మాట్లాడుతూ సెప్టెంబర్ లో భారి వర్షాలు పడాయి అన్నారు. వివరజాత్మకమైన రిపోర్టు మంత్రికి ఇంకా చేరకపోవటం శోచనీయమైన విషయమని అన్నారు

శ్రీ యం. పిచ్చయ్య (కమ్యూనిస్టు) మాట్లాడుతూ అతివృష్టికి గురియైన ప్రాంతంలో అదనపు శిస్తు మినహాయింపు చేస్తూ, ప్రభుత్వం స్టేఉత్తర్వు ఇవ్వమన్నదా అనిఅడిగారు

మంత్రి సమాధానమిస్తూ నిబంధనలలో పేర్కొనబడినదాన్ని అవలంబించ వలసి ఉంటుందని అన్నారు.

శ్రీకృష్ణ కమ్యూనిస్టు మాట్లాడుతూ గుంటూరులోని కొన్ని తాలూకాలు కూడా భారీ వర్షం వల్ల దెబ్బతిన్నాయని అక్కడి నుండి మంత్రి కేవియారిపోర్టులు అందినవేమో తాను తెల్పగోరుతున్నానని అన్నారు.

మంత్రి శ్రీరామచంద్రారెడ్డి సమాధానమిస్తూ, అతివృష్టివల్లగాని అనావృష్టివల్లగాని అన్నిజిల్లాలు దెబ్బతిన్నాయన్నారు. దెబ్బతిన్న ప్రాంతాలకు వెంటనే వెళ్ళి, సహాయపు పనులు చేయవలసిందిగా జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వం ఆజ్ఞలిచ్చిందని అన్నారు.

కాదాపు దెబ్బతిన్న ప్రాంతాలన్నింటికి సహాయపు పనులు చేయటం జరిగిందన్నారు.

ఇంతవరకు కలెక్టర్ నుండి రిపోర్టు ఎందుకు రాలేదని శ్రీ కె నేనేటి విశ్వనాథం అడిగారు. నిబ్బంది కొరత వల్ల ఈ ఆలస్యం జరుగుతున్నది అని కూడా ఆయన అడిగారు.

మంత్రి సమాధానమిస్తూ, ఈ జిల్లాలో తగినంత సిబ్బందిఉందనీ, అతివృష్టి గురిఅయిన ప్రాంతాలలో వెంటనే సహాయపు పని నిర్వహించ బడిందని అన్నారు.

"అజ్ఞాయిషీ" పూర్తిఅయినవెంటనే రిపోర్టు హెడ్ క్వార్టర్సుకు పంపబడుతుందని మంత్రి తెలిపారు

ముఖ్య మంత్రి శ్రీ సంజీవరెడ్డి మాట్లాడుతూ వరదబాధలకుఒకటిలేదా రెండు జిల్లాలు గురిఅయిఉండే పక్షంలో ప్రభుత్వం సత్వర పటిష్టచర్యలుగైకొనగలిగేదన్నారు బాదాపు అన్నిజిల్లాలు ఆకాల అతివృష్టి గురిఅయిన వన్నారు మామూలుపద్ధతి అవలంబించ బడిందని ఆయన అన్నారు.

విశాఖపట్నంజిల్లాలో వరదలు వచ్చాయని ముఖ్యమంత్రి ఈ సందర్భంలో పేర్కొన్నారు రెవెన్యూ మంత్రి స్వయంగా ఆ ప్రాంతంలో పర్యటించి సహాయక చర్యలకు ఉత్తర్వు ఇచ్చారని ప్రజల బాధలు ప్రభుత్వానికి తెలుసునని ఆయన అన్నారు

శ్రీవంకా సత్యనారాయణ మాట్లాడుతూ పశ్చిమ గోదావరి జిల్లాలో 20 వేల ఎకరాలకుపైగా గల పంట పూర్తిగా కొట్టుకపోయిందనీ ఆ ప్రాంతంలో రెండవ పంటకోసం ప్రభుత్వం లోకలైజేషన్ పనులకు ఉత్తర్వు ఇస్తుందా అని అడిగారు.

ఈ విషయాన్ని నీటిపారుదలమంత్రి పరిశీలించ వలసిఉందని రెవిన్యూమంత్రి తెలిపారు.

కర్నూలు జిల్లాలోని మార్కాపూర్ తాలూకాను "జామఫీడిత ప్రాంతంగా" ప్రకటించే ప్రతిపాదనేదీ ప్రభుత్వం ముందు లేదని శ్రీరామచంద్రారెడ్డి మరో ప్రశ్నకు సమాధానమిస్తూ అన్నారు

ఆ తాలూకాలో ప్రతిపట వర్షాలు ఆలస్యంగాపడే విషయం నిజమేనని మంత్రి అన్నారు. అయితే అక్కడి పరిస్థితి అంతా బీభత్సంగా ఏమీ లేదని లెక్కర్ రిపోర్టు తెలుపుతున్నదని గత అక్టోబరులో వర్షాలు బాగా పడాయని మంత్రి శ్రీరామచంద్రారెడ్డి చెప్పారు

రాజేంద్ర ప్రసాద్ మృతికి సంతాపం

(మిగతా 1వ పేజీ తరువాయి)

ఆయన మార్గ దర్శకత్వం సలహా తోడ్పడ్డారు ప్రపంచ మన్ననలే పొందిన నిస్వార్థ జీవి"

"ఆయన అస్తమయం దేశానికి తీరనిలోటు, కాని జాతీయాలు వారికి ఆదర్శాన్నివదలి వెళ్ళారు"

రాజాజీ సంతాపం

గాంధీజీ నిర్యాణానంతరం దేశానికి వాటిల్లిన ఘోర దురదృష్ట కర సంఘటన ఇంతకంటె మరొక్కటి లేదు అని డాక్టరు రాజేంద్రప్రసాద్ ఆ సమయ వార్త వినగానే శ్రీ సి రాజగోపాలాచారి తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

ఆయన ఇలా అన్నారు

"గాంధీజీ నిర్యాణానంతరం మనకు మరొక ఘోర దురదృష్ట కర సంఘటన వాటిల్లిన విచార కర సమయంలో భారత ప్రజలు యావన్మందితోపాటు ఎంతో దురదృష్టవంతులు అతుల్యఘోష్ జోహార్లు

పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ అతుల్యఘోష్ తమ సంతాపం ప్రకటిస్తూ ఇలా అన్నారు

"మన మహా నాయకుడు, మాజీ రాష్ట్రపతి డాక్టరు రాజేంద్రప్రసాద్ అనన్యమయ వారసుని నిర్వీరుడ నయ్యాను.

ఆయన స్వాతంత్ర్య సమర యోధుడు మహా పండితుడు స్వాతంత్ర్య సముపార్జనకై మహాత్ముని నాయకత్వం క్రింద పనిచేసిన నాయకుడు

"ఆయన అహింసా వాది ఋషి పుంగవులు. భారత రత్నగర్భ ఆయనకు ఇదే శ్రద్ధాంజలి"

రాష్ట్రపతి పాట్నా పయనం

రాష్ట్రపతి డాక్టరు రాధాకృష్ణన్ నేటి ఉదయం గుంటూరుకు పాట్నా బయలుదేరుతారు

శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి సంతాపం

హైదరాబాదు, ఫిబ్రవరి (పి టి ఐ)

సర్వ సామాన్యుడు త్యాగధని అజాత శత్రువు, అదిశారంలో ఉన్నా లేకున్నా అందరి ప్రేమాభిమానాలను చూరగొన్న ఆదర్శ నాయకుడు రాజేంద్ర బాబు నిర్యాణం జాతికే పూడ్చలేని నష్టం అని రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి తమ సంతాప సందేశంలో పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి సంతాపం

హైదరాబాదు, ఫిబ్రవరి 28 (పి టి ఐ)

డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ అస్తమయం దేశానికి తీరని నష్టమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ యస్. సంజీవరెడ్డి "తమ సందేశంలో పేర్కొన్నారు."రుషితుల్యుడైన రాజనీతిజ్ఞుడు మనల్ని వదలివెళ్లారు మహాత్మాగాంధీ తరానికి చెందిన ఒక మహా నాయకుడు ఇక మన మధ్యలేరు ఆయన ఆత్మకు శాంతిచేకూరుగాక" అని ఆయన తమ శ్రద్ధాంజలి ఘటించారు

జీవిత సంగ్రహము

ఎత్తైన విగ్రహం రామనరాయ, ఉట్టిపడే పాదాదనం, తొలిచూపులో కళ్లను ఆకట్టుకున్నప్పటికీ సరళత సౌజన్యత జాలుబారే ఆకళ్లల్లోని శాంతి-డాక్టర్ రాజేంద్రప్రసాద్ గాంధీజీ ప్రవచించిన అహింసా తత్వంలో సంపూర్ణ విశ్వాసంగల కొద్ది మంది భారత అగ్రనాయకులలో ఒకరు.

డాక్టర్ ప్రసాద్ ప్రథమ భారత రాష్ట్రపతిగా ఎన్నికై 1950 సం జనవరి 26 మొదలు కొని 1962 మే 12 వరకు ఆ పదవి నధిష్టించారు.

కోటానుకోట్ల దేశ ప్రజలుప్రేమానురాగాలతో రాజేంద్ర బాబు అని పిలుచుకున్న ఈ మహానాయకుడు తమ జీవితపు తొలి భాగంలోనే గాంధిజీకి చేరువగా వచ్చారు. మెత్తగా అయినా అమిత నిష్ఠురంగా నూట్లాడే మహాత్ముని ప్రశాంతానికి అందరిలాగే ఆయనాతుంది.

లో నైతారు బాపూసాన్నిధ్యంలో ఆయన తమను తాము అర్పించుకున్నారు ఆయన లోధనలకు తమ జీవితాన్ని అంకితం చేశారు మహాత్ముని అడుగు జాడల్లో నడవడమే జీవిత లక్ష్యంగా ఎంచుకున్నారు. ఏనుకిగ్రసుకు జానీ ఎంత అంతరంగిక శిష్యుడో గాంధీజీకి రాజేంద్రబాబు అంత సన్నిహితుడు సరోజిని నాయుడు అనేవారు.

రాజేంద్ర బాబు బీహార్‌లోని సారన్ జిల్లాకు చెందిన కాయస్థ జమీందారు కుటుంబంలో జాతీయ కాంగ్రెసు స్థాపనకు ఒక సంవత్సరం ముందు 1884 సంవత్సరం డిసెంబరు 3న జన్మించారు ఆయన పూర్వీకులు ఉత్తర ప్రదేశ్ నుండి బీహార్‌కు కొన్ని తరాల క్రితం వలస వెళ్ళారు హుకుబాబాజీలో సామాన్య పేద రైతు కుటుంబంగా ప్రారంభించి రాజేంద్ర బాబు పితామహుని కాలంనాటికి ఆనేక జమీందారు గ్రామాలు సంపాదించారు

రాజేంద్ర బాబు చిన్నతనం నుండి కుశాగ్రబుద్ధికచదువు సంధ్యల్లో ఎప్పుడు అగ్రగణ్యుడుగా వచ్చేవారు. కలకత్తా యూనివర్శిటీనుండి ఎం. ఏ పట్టం లాడిగ్రీ పుచ్చుకున్నారు అరోజుల్లో బీహార్ బెంగాల్‌లో అంతర్భాగంగా ఉండేది పై చదువులకు ఇంగ్లాండు వెళ్ళి ఐ సి యస్ పరీక్ష పూర్తి చేయాలన్న ఆయనఉ

ప్రజలను బాధపెట్టి బలవంతంగా రక్షణ నిధి వసూళ్ళు

అసెంబ్లీలో స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న తీవ్ర విమర్శ

(ఆంధ్ర భూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 28

జాతీయ రక్షణనిధిని ప్రభుత్వం నిర్బంధంగా వసూలు చేస్తున్నదని అసెంబ్లీలో స్వతంత్ర పక్షనాయకుడు శ్రీ గౌతు లచ్చన్న నేడు తీవ్రంగా విమర్శించారు.

రాష్ట్ర బడ్జెట్టు పై ప్రసంగాన్ని ప్రారంభించిన సమయంలో ఆయన మాటాడుతూ నిర్బంధంగా రక్షణనిధిని వసూలు చేయాలని ఎక్కడా పేర్కొనలేదని అన్నారు

గ్రామాధికారులు రక్షణ నిధికి మాగాణి భూములకు 3 నుండి రు. 10 వరకూ, మెట్ట భూములకు 50 నయాపైసలనుండి ఒక రూపాయ వరకూ వసూలు చేయాలని నెలూరు జిల్లా కలెక్టరు పంపిన ఒక సర్క్యులర్‌ను, శ్రీ లచ్చన్న సభలో చదివి వినిపించారు రక్షణనిధికి విరాళం యివ్వని రైతుల పేరున్న కలెక్టరుకు రెవిన్యూ డివిజినల్ ఆఫీసరు పంపాలని ఉందని దీని పై సబ్‌కలెక్టరు తహసీలుదారు నిధికి చెల్లించాల్సిన మొత్తాన్ని ఆయా భూముల వారిపై పట్టేశర్ యించి ఒక సర్క్యులర్‌ను పంపారని అన్నారు.

సేకరించిన మొత్తాలకు రసీదులు ఇవ్వ వద్దని గ్రామాధికారులకు తహసీలుదారు పలహాయిచ్చారని ఎట్టి పరిస్థితులలోనూ అటువంటి సర్క్యులర్ లను జిల్లాలకెక్కడ ఆయన పంపింది అధికారులు జారీ చేయాల్సివచ్చిందో దానిపై విచారణ జరుపాలని శ్రీ లచ్చన్న కోరుతూ, పెద్దఎత్తున నిర్బంధంగా ఈ వసూళ్ళు జరుగుతున్నవని అన్నారు.

జిల్లాల వారీగా రక్షణనిధి వసూళ్ళ కేటాయింపులను నిర్ణయించడంలో పక్షపాత వైఖరిని ప్రభుత్వం చూపిందని ఆయన విమర్శించారు

భాగ్యవంతమైన నెల్లూరు జిల్లాకు రు 80 లక్షల రూపాయల కోటాను నిర్ణయించారని, శ్రీకాకుళం వంటి వెనుకబడిన జిల్లాలో రు 70 లక్షలను వసూలుచేయాలని కోరారని ఆయన అన్నారు.

పోడుపు వ్యయకర్తల పేరుతో, ఆర్థిక శాఖ మినహా అన్నిశాఖలలోని సిబ్బందిని "రిక్రూట్" చేస్తున్నారని పాత్రికేయులు ఆర్థిక శాఖలోనే అదనపు సిబ్బంది నియామకం జరిగిందని అన్నారు

పాకు డెవలప్‌మెంట్ అధికారులు బ్లాకుల క్రింద పనిచేసే పి పరిపాలనాధికారులు చేపట్టిన పని చాలా తక్కువని రోజువారి విధి నిర్వహణ పనులను తమ క్రింది గుమాస్తాలకు యితర సిబ్బందికి అప్పగించి, ఎక్కువ కాలం పర్యటనలలో నినియోగిస్తున్నారని ఆయన సూచించారు

ఆయేటికాయేడు ప్రభుత్వంలో "బ్యూరోక్రసీ" అన్ని వైపులా పెద్దఎత్తున వ్యాపిస్తున్నదని ప్రజాస్వామిక పరిపాలన కొనసాగుతుంటా లేక పూర్వపు పలహారాదుల పాలనపద్ధతి పైన ప్రభుత్వం నడుస్తున్నదా అని ప్రతి వారికి ఆశ్చర్యం కలిగేతరులో ప్రభుత్వపాలన కొనసాగుతున్నదని ఆయన అన్నారు

ప్రజాశిక్షణసంఘం నివృత అధికారులను తనచేతిలో పెటుకొని ప్రభుత్వం పైనే పెత్తనం బాయిస్తున్నదని దీనివలితంగా ప్రజాస్వామ్యాధికారాలకే దెబ్బ తగులుతుందని అన్నారు

పన్నులు

అధికంగా పన్నులు విధించడంవల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలహీనపడుతుందని ఎట్టి డిమాండునోటీసులు పంపకుండానే, రైతుల ఆస్తులను స్వాధీనం చేసుకోడానికి ఉత్తరువులను పంపడం చట్టవిరుద్ధం, రాజ్యాంగ విరుద్ధమైన తర్క అని శ్రీ లచ్చన్న అన్నారు.

ప్రణాళికలు

దేశఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయడంలో ప్రణాళికల లక్ష్యం పూర్తిగా విఫలమయిందని అన్నారు.

పదీ జిల్లాల వివాదం విద్యుచ్ఛక్తి కొరత కారణంగా గ్రామాలలోని వీధులదీపాలకు సైతం విద్యుచ్ఛక్తి సరఫరాలో కోతమ విధించడం, రాజమండ్రివంటి పట్టణాలలో మంచినీటి కొరత గోదావరి తీరంలోని పరిస్థితి, విశాఖపట్టణం కేజి ఆవ్పత్రిలో నీటికొరత మొదలయినవన్ని ప్రణాళిక లక్ష్యతలోను యటిని అమలుజరుడంలోను గల లోపాల ఫలితంగా ఏర్పడినవని అన్నారు.

వెనుక బడిన తరగతులు

వెనుకబడిన తరగతి ప్రజలకు కల్గించిన ప్రత్యేక సౌకర్యాలు, రిజర్వేషన్లకు వ్యతిరేకంగా కొన్ని వర్గాలు చేసిన విమర్శనలను గురించి శ్రీలచ్చన్న ఉదహరిస్తూ, ఈ రాజ్యాంగం అమలులో ఉన్నంత వరకూ వెనుకబడిన తరగతి ప్రజల జీవన పరిస్థితులను అభివృద్ధి పరచాల్సిన అవసరం ఉన్నదని అన్నారు.

ప్రత్యేక పదుపాయాలను కల్గించేందుకై ప్రాధాన్య నిర్ణయపట్టీని తయారు చేసినట్టయితే అన్నికులాలను వెనుకబడిన తరగతులుగా భావించడానికి తమకు అభ్యంతరం లేదని అన్నారు.

కాపు పెట్టి బలిజి కులాలను ప్రభుత్వం ఇటీవలనే వెనుకబడిన తరగతుల జాబితా క్రింద చేర్చిందని అన్నారు వెనుకబడిన కులాల సంఖ్య పెరుగుదల నిష్పత్తికి సమాసంగా బడ్జెట్‌లో వారి సౌకర్యాల నిమిత్తం జరిగిన కేటాయింపుల నిష్పత్తి పెరుగలేదని కాగా కేటాయింపులు తగ్గిపోతున్నవని 1961-62 బడ్జెట్‌లో రు 36,17,359 కేటాయించగా 1962-63 బడ్జెట్‌లో రు 34,81,400-లు మాత్రమే కేటాయించారని అన్నారు.

కొడైకెనాల్ వద్ద బస్సు ప్రమాదం

ఐదుగురి మరణం, 30మందికి గాయాలు

మదురై, ఫిబ్రవరి 28 (పి.టి.ఐ)

కొడైకెనాల్ కొండలవద్ద పూంపారై సమీపంలో నిన్న జరిగిన ఒకబస్సు ప్రమాదంలో ఒకస్త్రీ సహా ఐదుగురు మరణించారు మరో 30మంది గాయపడారు

మరణించిన వారిలో ఒక ఫారెస్ట్ రేంజర్ ఆఫీసర్, బస్సుడ్రైవరు, కండక్టర్ కూడా ఉన్నారు.

దుకాణాలలో ధరల పట్టికలు వ్రేలాడదీయాలి

మందుల వర్తకులకు ఆదేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28 (పి.టి.ఐ)

కొనుగోలుదారులకు తెలియటానికి గాను మందుల దుకాణాలు, చిల్లర ధరలు తెలిపేజాబితాను దుకాణాల ముందు వ్రేలాడగట్టాలని చిల్లర వర్తకులను ప్రభుత్వం ఆదేశించింది.

ఆధికమించి మందులు విక్రయించరాదని కూడా మందుల వర్తకులకు తెలియజేసింది

కేంద్రఆరోగ్యశాఖ మంత్రిడాక్టర్ మఫిలానయ్యర్ నేడిక్కడ పార్లమెంటు సలహా సంఘం ఆరోగ్య మంత్రిత్వశాఖ సమావేశంలో తెలియజేశారు.

టోకు వర్తకులకు ఈ జాబితాలను అందజేయాలని ఉత్పత్తి దారులను, దిగుమతి దారులను, మందుల డిస్ట్రిబ్యూటర్లను కోరుతూ ఆరోగ్య మంత్రిత్వశాఖ ఒక పత్రికటన జారీ చేసిందని డాక్టర్ నయ్యర్ పేర్కొన్నారు. తద్వారా టోకు వర్తకులు చిల్లర వర్తకులకు వాటిని సప్లై చేసారు పెద్ద మొత్తంలో కావలసిన మందులు పర్టికల్ డ్రెస్సింగ్‌లను ఉత్పత్తి చేయటానికి బొంబాయి మద్రాసులలోని ప్రభుత్వ ఫ్యాక్టరీలు డబుల్ షిఫ్టులలో పనిచేస్తున్నాయని మంత్రి సభ్యులకు తెలియజేశారు.

దేశంలో మందుల ఉత్పత్తి పెంచటానికి ప్రభుత్వం చర్యలు గైకొంటున్నది

మందుల ధరలపై ప్రభుత్వం నిఘా ఉంచిందని, అవసరమైనప్పుడు తగు చర్యలు తీసుకొన గలదని మంత్రి అన్నారు.

దేశంలో కలరాపరిస్థితిని ఈసంఘం చర్చించింది టీకాలు తీసుకోడం వంటి నిరోధక చర్యలకు ప్రజలు ఆమోదించే విధంగా నచ్చజెప్పడంలో పార్లమెంటు సభ్యులు సహకరించాలని ఆరోగ్యమంత్రి మాటించారు.

నిధి వసూళ్ళలో ఒత్తిడి తేరాదు

రాష్ట్రాలకు కేంద్రం ఆదేశం: లోక్‌సభలో మొరార్జీ వెల్లడి

న్యూఢిల్లీ ఫిబ్రవరి 28

జాతీయ రక్షణ నిధికి విరాళాలను వసూలు చేయడంలో ఒత్తిడి తీసుకొనరాకూడదని కేంద్రం రాష్ట్రాలను ఆదేశించింది.

ఆర్థిక మంత్రి శ్రీమొరార్జీ దేశాయ్ నేడు లోక్ సభలో ఈ విషయాన్ని తెలియజేసారు

రక్షణనిధికి విరాళాలువసూలు చేయడంలో కొన్నికొన్ని సందర్భాలలో ఒత్తిడి తెచ్చిన సంఘటనలు ఉన్నవని కూడా శ్రీ మొరార్జీ అంగీకరించారు

ఫరాకాబ్యారేజి నిర్మాణానికి ప్రాధాన్యం

శ్రీ హఫీజ్ మహ్మద్ ఇబ్రాహీం హామీ

న్యూఢిల్లీ ఫిబ్రవరి 28

వచ్చిమ బెంగాల్‌లో ఫరాకాబ్యారేజి నిర్మాణానికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వడానికి భారతప్రభుత్వం ఉద్దేశిస్తున్నదని కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి హఫీజ్ మహ్మద్ ఇబ్రాహీం రాజ్యసభలో ఒక కాంగ్రెస్ సభ్యునికి హామీనిచ్చినట్టు తెలుస్తున్నది.

నిన్న ఇక్కడ వచ్చిన బెంగాల్ యం. పి. ల సమావేశం జరిగినప్పుడు ఒక సభ్యుడు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్యకు ఈ విషయాన్ని తెలిపారు.

హాలెండ్‌తో దౌత్యసంబంధాల పునరుద్ధరణకు జకార్తా సంసిద్ధత

న్యూయార్క్, ఫిబ్రవరి 28

హాలండ్‌తో దౌత్య సంబంధాలను తిరిగి నెలకొల్పడానికి ఇండోనీషియా తన సంసిద్ధతను తెలిపింది, 1960 వ సంవత్సరంఆగస్టులో ఇండోనీషియా హాలండ్‌తో తన దౌత్య సంబంధాలను తెగతెంపులు చేసుకొన్నది.

గండక్ ప్రాజెక్టు నిర్మాణం

త్వరలోనే ప్రారంభించనున్నట్టు శ్రీ అలగేశన్ ప్రకటన

గండక్ ప్రాజెక్టు పని త్వరలోనే ప్రారంభిస్తున్నామని కేంద్ర ఇరిగేషన్ మంత్రిత్వశాఖలో స్టేట్ మంత్రి శ్రీ ఎ. వి. అలగేశన్ నేడు లోకసభలో తెలియజేసారు.

భువనగిరిమార్కెటింగ్ కమిటీ సభ్యుల నామినేషన్‌పై అసెంబ్లీలో ప్రశ్నలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు ఫిబ్రవరి 28

భువనగిరి మార్కెటింగ్ కమిటీ సభ్యుల నియామకంపై నేడు రాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్ష సభ్యులు అనేక ప్రశ్నలు వేశారు

ఈ అంశాన్ని గూర్చి సభ్యులు అడిగిన అనుబంధ ప్రశ్నలకు రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. బలరామి రెడ్డి సమాధానం చెపుతూ, ఈ కమిటీలో రైతుల తరపున ప్రభుత్వం నియమించిన ఆరుగురు సభ్యులనియామకం పట్ల తమ అభ్యంతరాన్ని వ్యక్తపరుస్తూ సభ్యుల పట్టికలో మార్పు చేయడం అవసరం అని కోరుతూ వ్రాసినలేఖ ప్రభుత్వానికి అందిందని అంగీకరించారు.

సభ్యులని యామకాలన్నీ సక్రమంగా ఉన్నందున ఈ విషయమై ప్రభుత్వం ఎట్టి చర్యను గైకొనలేదని అన్నారు.

ప్రభుత్వం నియమించిన ఈ ఆరుగురు సభ్యులు ఒకే గ్రామానికి చెందినవారు కారని యితర గ్రామాలకు చెందినవారని ప్రతిపక్ష సభ్యులు అనగా, వారందరూ ఒకే గ్రామానికిచెందిన వారని అన్నారు.

స్పీకరు సూచనపై ఈ విషయాన్ని గురించి విచారణ జరుపడానికి మంత్రి శ్రీ బలరామిరెడ్డి అంగీకరించారు.

ఈ సభ్యులందరూ అధికారం, లో ఉన్న పార్టీకి చెందిన మనుష్యులని ఒక ప్రతిపక్ష సభ్యుడు సూచించగా ప్రజాకమిటీలోసభ్యులనుని, యమించే విషయంలో పార్టీ వలుకు బడికి ప్రభుత్వం లోబడదని మంత్రి అన్నారు.

ఉపయోగకరమైన పనులను చేయగలరన్న నమ్మకంఉన్న వ్యక్తులనే ఈ కమిటీలో సభ్యులుగా ప్రభుత్వం నియమిస్తుందని ఆయన అన్నారు.

సభ్యులనియమించేవిషయంలోఅధికార కాంగ్రెస్ పార్టీ సభ్యులపట్ల పక్షపాతం చూపుతున్నారని ప్రతిపక్ష సభ్యులు ఆరోపించగా, మధ్యలో ఆర్థిక మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి కలుగచేసుకొని, నిబంధనలక్రింద సభ్యులను నియమించేందుకు ప్రభుత్వానికి ప్రత్యేక హక్కుఉందని సమాధానం చెప్పారు.

శ్రీ శిన్నేటి విశ్వనాథం:- సభ్యుల నియామకం విషయంలో పార్టీ పరిధిలో కాకుండా ప్రభుత్వంలోమనవాడనియిస్తుందే మంత్రి తెలియచేసారు. ఈ పద్ధతి మంచిదే. కాని ప్రభుత్వం తన హక్కులను ఒక పద్ధతిలో ఉపయోగించాలి. ప్రజాస్వామిక పద్ధతులలో ఈ హక్కులను ఉపయోగించాలి. ఆర్థికమంత్రి నిర్వచించిన పద్ధతి సంతృప్తికరమైనది కాదు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి:-ప్రజాస్వామికం అంటే ఏమిటి?సభ్యులుచెప్పినదంతా మేము వినాలని దాని అర్థమా ?

ఒక సభ్యుడు:- వివిధ కమిటీలలో ఏ ప్రతిపక్ష సభ్యుణ్ణి నియమించారో మంత్రిగారు తెలియచేస్తారు?

శ్రీ వి. వి. జి. రాజు:— విద్యామంత్రి ప్రధానమైన అన్ని లైబ్రరీ కమిటీలో శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యను సభ్యుడిగానియమించాము

శ్రీబలరామిరెడ్డి:— సభ్యుల నియామక విషయంలో పార్టీ వలుకుబడికి మేము భయంగలేదు, కనుక ఏ సభ్యులను కమిటీలో నియమించామో ప్రమత్తం చెప్పలేను.

స్పీకరు:— సభ్యులలో చాలామంది కాంగ్రెస్ వారుండటంయాదృచ్ఛికంగా జరిగిందా?

శ్రీ కె. యల్. నరసింహారావు [కమ్యూ]:— నియమించిన సభ్యులందరూ కాంగ్రెసు వారే గ్రూపులలో మాత్రం మార్పు జరిగింది.

ఈ సమయంలో స్పీకరు కార్యక్రమంలో తదుపరి ప్రశ్న అంశాన్ని పిలిచారు.

ప్రాజెక్టులకునిధుల కేటాయింపులు

తక్కణ కేటాయింపులు, ప్రాజెక్టుల నిర్మాణపు పనులు త్వరగా పూర్తి కావడానికి సహాయపడుతుందా అని నేడు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి అసెంబ్లీలో ప్రతిపక్ష సభ్యులను ప్రశ్నించారు

ముందుగా ఒక కాంగ్రెస్ సభ్యుడు మధ్య పెన్నార్ రిజర్వాయర్ పథక నిర్మాణం త్వరితంగా పూర్తి చేసేందుకై అదనపునిధులను కేటాయించాలనిసూచించగా నీటివనరుల మంత్రి శ్రీఎ. నిరుబ్బారెడ్డి సమాధాన మిస్తూ పరిశీలించాల్సిన విషయమని అన్నారు.

ఆర్థిక మంత్రి పథకపోజరయిఉన్నారని కోరెన్నేటి విశ్వనాథరి సూచించారు.

బడ్జెట్‌ను గురించి మేము చర్చలను జరుపుతున్నాము అదనపునిధులను కేటాయింపు విషయమై ఆయన పప్పనచ్చును

ముఖ్యమంత్రినిక్షణం నిధులను కేటాయించినందు వల్ల ప్రాజెక్టుల నిర్మాణం త్వరగా పూర్తిగా గలదు?

ఆర్థిక మంత్రి సమాధానం చెప్పాలని సభ్యులందరు వొత్తిడి చేయగా మాము ఇది వరకే వివిధ పథకాలను నిధులను కేటాయించామని ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి అన్నారు.

పెన్నార్ రెగ్యులేషన్ పథకం

తగినంతగానిధుల కేటాయింపు లేనందున మిడ్ పెన్నార్ రెగ్యులేషన్ పథక నిర్మాణం పూర్తి కావడానికి నాలుగవ ప్రణాళికాకాలంవరకూ పట్టవచ్చునని, నీటివనరుల, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ ఎ. నిరుబ్బారెడ్డి అన్నారు.

నిర్ణీత కార్యక్రమం ప్రకారం, ఈ పథకాన్ని మూడవ ప్రణాళికాంతానికల్లా పూర్తి కావల్సిఉంది. దాని నిధుల కొరతవల్ల నిర్మాణపుపని నాలుగవ ప్రణాళికా కాలంలో కూడా కొనసాగ వచ్చునని ఆయన అన్నారు.

సభ్యుడు శ్రీ ఆంథోనిరెడ్డి [కాం] ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ పథకనిర్మాణపు మొత్తం వ్యయం 286 లక్షల రూపాయలలో. గత అక్టోబరు అఖరువాటికి 224.22 లక్షలను కాల్వు పథకానికి ఖర్చుపెట్టడం జరిగిందని అన్నారు

ఈ ప్రాజెక్టుక్రింద 84,11ఎయకరాల విస్తీర్ణంగల భూమి పాగవు తుందని పులివెందలజిల్లాకు ప్రాంతంలోని 21,వేల ఎయకరాల భూమిని పాగుచేయడానికై మిడ్ పెన్నార్ డామ్‌లో నీటిని నిలువ చేయడం జరుగుతుందని అన్నారు.

నేటి నుండి

ప్యాలెస్ (హైదరాబాద్) & అజంతా (సికింద్రాబాద్)

రోజూ 4 ఆటలు : మార్చి 1, 2, 3 తేదీలలో

12-15, 3-15, 6-30, 9-30

పై రెండు తరగతులకు అడ్వాన్సుగా టిక్కట్లు కొనుక్కోండి

గృహస్థి (హిందీ)

అత్యద్భుత పాహనోపేతమైన కుటుంబ గాథా చిత్రము.



Bahar

నేటి ఉదయం గం॥ 11 లకు బ్రహ్మాండమైన విడుదల

వాలు కుర్చీలో కూర్చొని ఆదేశాలిచ్చే వారికి ఈ జగత్తులో స్థానం లేదు.....

చెమట, రక్తం ఓడ్చి శ్రమించే వారిని ఆమె తన వాత్సల్య పూరిత కరకమలాలతో దీవిస్తుంది

సంగీత, వినోదాలతో కూడిన సాంఘిక చిత్రం.....

నవీన చిత్రావారి

"సవతి కొడుకు"

(తెలుగు)

నటీనటవర్గం :—

* ఎన్. టి. రామారావు
* రేలంగి
* గుమ్మడి
* సి యస్ ఆర్.
* చదలవాడ
* వంగర
* బాలకృష్ణ
* జానకి
* గిరిజ
* వాసంతి
* హేమలత
* లీల.

దర్శకత్వం: వై. రంగారావు

సంగీతం: టి. వి. రాజు, సి. హెచ్. సత్యం

ఒకేసమయంలో విడుదల

దిల్షాద్ (హైదరాబాద్) రాజేశ్వర్ (సికిందరాబాద్)

శుక్ర, శని, ఆదివారాలలో రెండు థియేటర్లలోనూ

రోజుకు నాలుగు ఆటలు: గం॥ 11-00, 3-15, 6-00, 9-30 లకు.

మార్కండేయలో (వరంగల్) కూడా విడుదల ఎస్. ఎస్. ఎ. పి. రిలీజ్

వ్యాపార సరళి

కొత్తూరు సీతయ్య గుప్త

ఫోన్ 4255

100 కిలోగ్రాములు తూకం

గురువారం 28-2-1963

వన్నెబియ్యం కొ॥	50-00	[illegible]
వన్నెబియ్యం పా॥	60-00	75-00
దొడ్డు బియ్యం	47-00	49-00
వరంగల్ సూపర్ ఫైన్	80-00	81-00
[illegible] కొ॥	45-00	49-00
19 నెం॥	50-00	54-00
24 నెం॥	54-00	55-00
యం. టి. టి.	63-00	68-00
[illegible]	49-00	58-00
[illegible] కోగాలు	62-00	68-00
టి. 12 నెం॥	60-00	61-00
[illegible]	87-00	89-00
[illegible] 2 రు॥	26-00	81-00
[illegible]	31-50	33-50
[illegible]	140-00	148-00
పెద్ద కందులు	4[illegible]-50	52-00
చిన్న కందులు	39-00	48-00
పెసలు	38-00	42-00
మినుములు	59-00	64-00
[illegible]	38-50	38-00
[illegible]	24-50	25-00
[illegible]	52-50	59-25
[illegible]	150-00	230-00
చింతపండు	45-00	80-00
ఉల్లిగడ్డ	30-00	35-50
గోధుమలు బ॥	55-00	65-00
మక్క గోధుమలు	44-00	46-00
[illegible]	95-00	115-00
[illegible]	65-00	68-00
[illegible]	89-00	92-00
[illegible]	55-50	57-50
వరి గింజలు	85-75	87-00
మూసె	15-70	
పెద్ద కందిపప్పు	68-00	69-00
చిన్న కందిపప్పు	58-00	60-00
మినుప పప్పు	87-00	90-00
పెసర పప్పు	60-00	64-00
పెసన పప్పు	49-00	50-00
పరిశెనగ పప్పు	75-00	78-00
అంక పప్పు	42-00	44-00
ధనియాలు	45-00	60-00
ఇలాచి కాయ		

దెబ్బడ భూమయ్య

ఫోన్ 5260

(బంగారు ధర తెలియవలచలేదు.

వెండి	287-00
చిల్లర	2-40

బొంబాయి మార్కెట్

బొంబాయి, ఫిబ్రవరి 27

బులియన్ వెండి	284-00

మూసె గింజలు రెడి

బొంబాయి ఫిబ్రవరి 28.

బులియన్ వెండి	284-00

మూసె గింజలు రెడి

వేరుపెనగ పెద్దది	40-50
నిజాం	41-75
కొరమాండల్ రెడి	42-75

మూసె గింజలు (వాయిదా)

అవిశె పెద్దది)	40-62
" చిన్నది	29-00
అముదాలు (మద్రాసు)	92-00
" పెద్దది	31-00
వేరు పెనగ మూసె	17-15
కొబ్బరి మూసె	31-25
అవిశె "	31-15
ఆముదం (మొదటి రకం)	14-50
" (రెండవ రకం)	13-8
పుదీన	105-00
పొగరవం	24-00
కర్పూరం	16-00
లవంగాలు	200-00
మిరియాలు	150-00
జాగిరుక్కు	555-00
సిపం	179-66
తగరం	304-00

కాపలి-అ.తి.మున్‌సబు కోర్టులో

Scs. 376/62

వాది:- రేబాల రామానుజయ్య

ప్రతివాది. పి నారాయణ

వాది ప్రోనోటు కాలూకు అసలు పాయిదాలు 31-12-12 రు. ప్రతివాదిపద్ద రాబట్టుకొనుటకు వాది రాజాలేనిపక్షాన ప్రతివాదికి దావా నోటీసులు కోర్టువారు తే. 2-3-63 పాయిదా వేసినారు. కాబట్టి నోటీసు పాయిదా రోజుకగలు 10 గంటలకు ప్రతివాది కోర్టుకు హాజరై తన ఆక్షేపణకు తెలుపుకొనలెను లేనియెడల పాయిదారోజు ప్రతివాది పరోక్ష మందు తీర్మానించబడును

వి. రామకృష్ణ రాజా
వాది అడ్వకేటు.

కంపెనీ నోటీసు

ఆటోఫిన్ లిమిటెడ్

8573 రాష్ట్రపతిరోడ్ సికిందరాబాదు (ఎ.పి.)

1956వ సంవత్సరపు కంపెనీల చట్టం 269వ సెక్షన్ ననుసరించి కంపెనీ మేనేజింగ్ డైరెక్టరీగా శ్రీ ఫేవర్ చంద్ జైన్ నియామకాన్ని ఆమోదించవలసినదిగా కేంద్ర ప్రభుత్వానికి దరఖాస్తు ఇస్తు న్నామని భారత కంపెనీల చట్టం 412(2). సెక్షన్ క్రింద నోటీసు ఇవ్వనైనది.

27 ఫిబ్రవరి 1963. మేనేజింగ్ డైరెక్టర్.

నాల్గవ విప్లవాత్మక వారము

బ్రహ్మాండమైన పౌరాణిక చిత్రరాజం

అరుణా ఫిల్మ్స్

సోమవార వ్రత మహాత్మ్యం

నటీనటులు కాంతారావు, బాలకృష్ణ సత్యనారాయణ, దేవిక ఆదోనిలక్ష్మి అరుణశ్రీ

దర్శకత్వం ఆర్.ఎమ్. కృష్ణస్వామి

సంగీతం వేణు

కమల్ హైదరాబాద్ అలంకార్ సికిందరాబాద్

ప్రతిరోజు మూడు ఆటలు 2-30, 6-00, 9-30

మరియు

శ్రీ శ్రీనివాస పిక్చర్ ప్యాలెస్-వరంగల్

—పూర్ణ పిక్చర్స్ రిలీజ్—

Printed by K. R Pattabhiram. B.A., for the Proprietors at the Deccan Chronicle Press. 36. Sarojini Devi Road. Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E. Editor: Gora Sastry.